
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
శుక్రవారం 09, ఫిబ్రవరి 2024
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం







# యథేచ్ఛగా ఇటుక బట్టీల దందా

- కాలుష్యంలో కార్మికులు... కలప లోను అక్రమాలు
- బట్టీలు ఫుల్ అనుమతులు నిల్
- విద్యకు దూరమై మట్టిలోనే మసిబరుతున్న బాల్యం



కొత్తగూడెం /లక్ష్మీదేవిపల్లి సూర్య (మేజర్ న్యూస్)- కొత్తగూడెం పట్టణంతో పాటు లక్ష్మీదేవిపల్లి, అనిశెట్టిపల్లి, బొమ్మనపల్లి, తదితర ప్రాంతాల్లో ఇటుక బట్టీలు ఇష్ట రాజ్యాంగ ఏర్పాటు చేస్తున్నారు. అక్రమ ఇటుక బట్టీలపై 'సూర్య' కథనం.... ఇటుక బట్టిల ఏర్పాటులో అనుమతులను బేకాతర్ చేస్తూ అక్రమ వ్యాపారానికి తెరలేపి నిబంధనలకు నీల్లోదులుతున్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం విస్తరిస్తుండడం, భారీ కట్టడాలు, బహుళ అంతస్థుల నిర్మాణాలు పెరుగుతుండడంతో ఇటుకల తయారీ వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయల్లా విలసిల్లుతు అక్రమార్కులకు కాసుల వర్షం కురిపిస్తుంది.

మిగతా 2 లో....

## మంచినీటి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలి

- జిల్లాలో 165 పాఠశాలల్లో గ్రంథాలయాల ఏర్పాటు
- నూతన అంగన్వాడీ భవనాలు నిర్మాణానికి నిధులు మంజూరు
- జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల



4 లో..

## సైబర్ నేరగాళ్ళతో అప్రమత్తంగా ఉండాలి

-మత్తు పదార్థాల బారినపడి విద్యార్థులు జీవితాలు నాశనం చేసుకోవద్దు.
- టెక్నాలజీని ఉపయోగించుకుని ఉన్నత శిఖరాలు అధిరోహించాలి
-గంజాయి డ్రగ్స్ ర్యాగింగ్ లకు దూరంగా ఉండాలి.
- జిల్లా ఎస్ పి రోహిత్ రాజ్.

2 లో..



సుజాతనగర్ సూర్య(మేజర్ న్యూస్)- విద్యార్థులు చెడు వ్యసనాల బారిన పడకుండా టెక్నాలజీని ఉపయోగించుకొని బాగా చదువుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ తెలిపారు.

## మొండికుంట, మల్లెలమడుగు గ్రామాలలో శ్రమదానం

- పాల్గొన్న తహసిల్దార్.

3 లో..

## ప్రతి ఇంటిలో డ్రైడే పాటించే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక



2 లో..

కొత్తగూడెం కలెక్టరేట్,సూర్య (మేజర్ న్యూస్)- ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలలో బాగంగా శుక్రవారం డ్రై డే నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. డ్రై డే లో భాగంగా గ్రామపంచాయతిలలోని డంపింగ్ యార్డులను సందర్శించి, సేగ్రి గేషన్ షేడ్స్ లో సేగ్రి గేషన్ జరిగే విధానాన్ని, కంపోస్ట్ తయారీ విధానాన్ని పరిశీలించాలని చెప్పారు. సేగ్రిగేషన్ షెడ్ పరిసరాలు పరిపరిశుభ్రంగా ఉండేలా చూడాలని చెప్పారు.

## టీఆర్ఎస్ నాయకులు గిరిజన చట్టాలను ఉల్లంఘించారు



2 లో..

- భూ కబ్జాలు, అక్రమ కట్టడాలపై ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించాలి
- తుడుం దెబ్బ రాష్ట్ర నాయకులు ఆలం కోటి

మణుగూరు,సూర్య (మేజర్ న్యూస్)- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం కేంద్రంలో మణుగూరు రెవెన్యూ పరిధి 138 సర్వే నంబర్ లో బడా బాబులు కొంతమంది వ్యాపారవేత్త చేతుల్లో కీలుబొమ్మలుగా మారి గిరిజన చట్టాలకు తూట్లు పొడుస్తున్నారని ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ ఆరోపించింది.

## పార్లమెంట్ చారిత్రక ఘటనల్లో భాగస్వామ్యం కావడం నా అదృష్టం..!

- ఇదంతా కేసీఆర్ వల్లే సాధ్యమైంది
- మరో అవకాశం ఇస్తే మళ్లీ.. మీ ముందుకు..
- రాజ్యసభ లో ఎంపీ వద్దిరాజు వీద్కోలు ఉపన్యాసం



2 లో..

# టిఆర్ఎస్ నాయకులు గిరిజన చట్టాలను ఉల్లంఘించారు

గురువారం తుడుం దెబ్బ రాష్ట్ర నాయకులు ఆలం కోటి మాట్లాడుతూ గిరిజన ముసుగులో లంబాడి సామాజిక వర్గం ప్రభుత్వ భూములు గిరిజన భూములు కాజేస్తూ బినామీగా వ్యవహరిస్తున్నారని ఘాటుగా విమర్శించారు. గిరిజనుల ముసుగులో ప్రభుత్వ టీచర్లుగా విధులు నిర్వహిస్తూ వారి కుటుంబ సభ్యులు, ప్రభుత్వ భూములను అన్యాక్రాంతం చేస్తూ అన్యాయం చేస్తారో టిఆర్ఎస్ నాయకులు వట్టం రాంబాబు, నూకారపు రమేష్, కాంట్రాక్ట్ గణేష్ సమాధానం చెప్పాలని ఈ సందర్భంగా ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ డిమాండ్ చేస్తుంది. విలేకర్ ముసుగులో ఒక గిరిజనేతర విలేకర్ గిరిజన చట్టాలను ఉల్లంఘిస్తూ వన్ బై సెవెంటీ యాక్ట్1/70 ను ఉల్లంఘిస్తూ ఎన్నో వ్యాపారాలు నిర్వహిస్తూ 5వ షెడ్యూల్డ్ భూభాగ చట్టాలను పూర్తిగా కాలరాస్తూ మణుగూరు మండలంలో అశోక రెడ్డికి బిల్డింగులు అమ్ముకొని, బి టి పి ఎస్ వద్ద ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 853లో ప్లాట్లు కొని అమ్ముతూన్నారని ఆరోపించారు. రాజీవ్ గాంధీ నగర్ లో కూడా, 138 లో ప్రభుత్వ భూమిలో లక్షలాది రూపాయలతో తన అక్రమ సంపాదన తో ప్లాట్లు కొని అమ్ముతూ వన్ ఆఫ్ సెవెంటీ 1/70ని పూర్తిగా ఉల్లంఘించి, అలాగే రాజీవ్ గాంధీ నగర్ లో అక్రమంగా చట్టాలకు వ్యతిరేకంగా మూడంతస్తుల బిల్డింగు కట్టారని, రాజభోగం అనుభవిస్తున్నారని, గిరిజనుల పై అవాకులు చవాకులు పేలుతూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని తెలిపారు. తెలిపిన విషయాలపై విచారణ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరిస్తున్నాం .ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పడిగ నారాయణ, కొమరం సైదులు, మడకం శ్రీను, తుమ్మ రాశి, సుతారి వెంకన్న, కొమరం రామకృష్ణ, అడిగా శ్రీను, సుజాత, సుభద్ర, అన్వేషిని, తదితరులు పాల్గొన్నారు.

# యథేచ్ఛగా ఇటుక బట్టిల దందా



బట్టీల ఏర్పాటుకులో రెవెన్యూ, భూగర్భ గనులు, అటవీ, నీటిపారుదల, విద్యుత్, కాలుష్య నియంత్రణ, పలు శాఖల నుండి అనుమతులు పొందాల్సి ఉన్నప్పటికీ ఎలాంటి అనుమతులు లేకుండా కొందరు బట్టీలను విచ్చలవిడిగా ఏర్పాటు చేస్తున్నారు. అనుమతులు లేని ఇటికబట్టిలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకుంటానని అభయమిస్తూ అధికారుల పర్యవేక్షణ లేకుండా చూస్తానని, బట్టీల యజమానుల వద్ద కొందరు డబ్బులు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. మరోపక్క అధికారుల పర్యవేక్షణ లోపం ఇటుక బట్టి వ్యాపారుల పాలిట వరంగా మారడంతో అక్రమ బట్టిల వ్యాపారాన్నీ విచ్చలవిడిగా కొనసాగిస్తున్నారు.

**-ఉచిత విద్యుత్ వాడకం పై ఆరోపణలు**

రైతులను మభ్యపెట్టి పంటలు పండే భూముల్లో బట్టీలను ఏర్పాటు చేసి ప్రభుత్వం రైతుల కోసం ఇస్తున్న ఉచిత విద్యుత్ ను యథేచ్ఛగా వాడుకుంటున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. కొందరు ప్రబుద్ధులు ఓ అడుగు ముందుకేసి విద్యుత్ స్తంభాలకు దొంగ కనెక్షన్లు ఇస్తూ నిసిగ్గుగా విద్యుత్ చోరీకి పాల్పడుతూ రాత్రి వేళల్లో బట్టిచుట్టు విద్యుత్ బల్బులను ఏర్పాటు చేసుకుంటున్నారుని, గ్రామాల్లో రైతులు సైతం బిల్లు చెల్లించకుంటే విద్యుత్ ను తొలగించే అధికారులు, ఇటుక బట్టీల్లో ఇంత జరుగుతున్న చర్యలు తీసుకోవడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు.

-మట్టి కోసం భారీ గుంతలు

పంటలు పండే భూముల్లో మట్టి కోసం భారి గుంతలు తొవ్వి చెరువుల్లా మారుస్తున్నారు. కొందరు చుట్టుపక్కల గుట్టలను తొవ్వి మట్టిని తోడుతూ ప్రకృతి సహజ సంపదను నాశనం చేస్తున్నారు. అనుమతులు లేకుండా నిర్వహించే బట్టీలను సీజ్ చేసే అధికారం ఉన్నప్పటికీ బహిరంగానే ఇటుక బట్టిల వ్యాపారం జరుగుతున్న అధికారులు అంటి ముట్టినట్టు వ్యవహరిస్తున్నారని విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

**-బట్టీల్లో బాల్యం ... బాలల చట్టాలకి తూట్లు**

ఒరిస్సా, ఛత్తీస్గడ్ లాంటి ప్రాంతాల నుండి కూలీలను తీసుకువచ్చి బట్టీల ప్రదేశంలోనే గుడారాలు ఏర్పాటు చేసి వారికి అరకొర వసతి సౌకర్యాలు కల్పించి ఇటుకలను తయారు చేస్తుంటారు. తల్లిదండ్రులు వలస కూలీలు కావడం, వీరికి విద్య , ఆరోగ్యం పట్ల అవగాహన లేక పోవడంతో వారి పిల్లల బాల్యం సైతం బట్టీల్లోనే మసిబారుతుంది. పిల్లలను బాల కార్మికుల్లా పని చేయించొద్దని కఠిన చట్టాలు ఉన్న అమలుకు నోచుకోడం లేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. చుట్టూ దుమ్ము, దూళి అలుముకుని నిత్యం కాలుష్యంతో సావాసం చేస్తూ కార్మికుల పిల్లలు అనారోగ్యం బారిన పడిన సందర్భాలు లేకపోలేదు. ప్రతి ఇటుక బట్టీలోనూ బాలల చేత పనిచేస్తుండడం ఇక్కడ పరిపాటిగా మారింది. పిల్లలకు విద్య సదుపాయం కల్పించి కాలుష్యానికి దూరంగా ఉంచాలని, కూలీలకు సైతం ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

**-అక్రమంగా కలప సేకరణ**

బట్టీలను కాల్చేందుకు కలప అవసరమవుతుండడంతో ఎలాంటి అనుమతులు లేకుండా భారీగా కలపను సేకరించి బట్టీలు కాల్చేందుకు ఉపయోగిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం కోట్లు ఖర్చు పెడుతూ మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహిస్తుంటే. కొందరు అక్రమార్కులు భారీ వృక్షాలను సైతం నేలమట్టం చేసి బట్టిల్లో బూడిద గా మారుస్తున్నారు. దీనివల్ల వృక్ష సంపద తరుగుతూ, వాయు కాలుష్యం పెరుగుతుంది. ఏజన్సీ కావడం, దగ్గరలో అటవీ ప్రాంతం ఉండటం తో కలపను దొడ్డిదారిన సేకరించి ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతు, బట్టీ నిర్వాహకులు భారీగా కాసులు వెనకేసుకుంటున్నారు. ఇంత జరుగుతున్న ఫారెస్ట్ అధికారులు మాత్రం నామమాత్ర పర్యవేక్షణతో తమకు అంటీ పట్టనట్టుగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వొస్తున్నాయి.

ఇకనైనా నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న అక్రమ బట్టీలపై సంబంధిత శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు, రైతులు కోరుతున్నారు.

# నరేంద్ర మోడీ ఫాస్టెస్ట్ విధానాలు వ్యతిరేకంగా పోరాడుదాం

**-సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నేత ఆవునూరి మధు**

గుండాల, సూర్య (మేజర్ న్యూస్)- ఈనెల 16వ తేదీన తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేసి ప్రధాని నరేంద్ర మోడీ మెడలు వంచుదామని సిపిఐ (ఎంఎల్ )న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవు నూరి మధు పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని కొడవటంచ గ్రామంలో జరిగిన అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులకు వ్యతిరేకంగా మూడు నలచట్టాలను నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకువస్తే సంవత్సర కాలం పోరాడి ఈ చట్టాలను రద్దు చేయించుకోగలిగారని, ఈ నల్ల చట్టాల సందర్భంగా ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని అందులో భాగంగానే సంయుక్త కిషన్ మూర్చ (ఎస్కేయం) పిలుపు మేరకు ఈనెల 16వ తేదీన దేశవ్యాప్తంగా జరిగే సమ్మెకు కార్మిక, కర్షక, విద్యార్థి మేధావులు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత (ఏఐ కేఎంఎస్)రాష్ట్ర నాయకులు తుపాకుల నాగేశ్వరరావు, గుండాల ఎంపీపీ



ముక్తి సత్యం, గుండాల సర్పంచ్ కొమరం సీతారాములు, ఆరేం నరేష్,వై వెంకన్న, పర్శక రవి, గడ్డం లాలయ్య, ఎస్కే ఆజ్గర్, ఇసం కృష్ణన్న, ఈసం మంగన్న,బచ్చల సారన్న, పూనెం నరసన్న, పాయం ఎల్లన్న మోకాళ్ళ సూర్యనారాయణ, పటేల్ యానయ్య, ఈసం మల్లన్న, ఈసం రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరగాళ్ళతో అప్రమత్తంగా ఉండాలి.







గురువారం మండలంలోని వేపలగడ్డ గ్రామంలో గల అబ్దుల్ కలాం ఇంజనీరింగ్ కళాశాలలో డ్రగ్స్ యాంటీ ర్యాగింగ్ సైబర్ క్రైమ్ ల పైన కొత్తగూడెం డిఎస్పీ అబ్దుల్ రెహమాన్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో విద్యార్థులతో ఎస్పీ మాట్లాడుతూ ఇంస్టాగ్రామ్ ట్విట్టర్ వాట్సాప్ ఫేస్బుక్ లాంటి టెక్నాలజీ మీద మనమందరం ఆధారపడుతున్నామన్నారు. సైబర్ నేరస్తులు ఫోన్లలో లింకులు పంపించి వాటి ద్వారా డబ్బులు ఆశ చూపి మోసం చేస్తున్నారని, అలా జరిగినప్పుడు 1930 సైబర్ క్రైమ్ కి కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. 1930 సైబర్ క్రైమ్ కాల్ అని తెలిసిన దానిని ఉపయోగించుకోవడంలేదని మీ కుటుంబ సభ్యులకు కూడా ఈ నెంబర్ పై అవగాహన కల్పించాలన్నారు. విద్యార్థినులు టెక్నాలజీని ఉపయోగించుకునేటప్పుడు చాలా జాగ్రత్తగా ఉండాలని, ఏదైనా సమస్య వచ్చినప్పుడు భరోసా సెంటర్ల ద్వారా పోలీసులకు ఫిర్యాదు చేయవచ్చని చట్ట ప్రకారం న్యాయం జరుగుతుందని వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. విద్యార్థులు గంజాయి మత్తులో తమ భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని గంజాయి తీసుకున్న రవాణా చేసిన పట్టుబడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాంటి వారిపై సమాచారం ఇవ్వాలన్నారు. 17 నుండి 21వ సంవత్సరాలు వయసు గలవారు నాలుగు సంవత్సరాల పాటు చదవాలని ఎల్లప్పుడూ ఫిజికల్ ఫిట్నెస్ స్పోర్ట్స్ చదువు మీద దృష్టి పెట్టి తల్లిదండ్రులకు మంచి పేరును తేవాలన్నారు. ర్యాగింగ్ చేయకూడదని చేసినట్లు ఫిర్యాదు వచ్చినట్లయితే వారిని వదిలిపెట్టేది లేదని తెలిపారు. అనంతరం కళాశాల యజమాన్యం విద్యార్థులు శాలువలతో ఘనంగా సన్మానించారు,ఈ కార్యక్రమంలో చుంచుపల్లి సిఐ ఏ పెద్దన్న కుమార్, సుజాతనగర్ ఎస్ఐ ముత్తినేని సోమేశ్వర్, కళాశాల చైర్మన్ దోసపాటి వెంకటేశ్వరరావు, కరస్పాండెంట్ చావా లక్ష్మీనారాయణ, ప్రిన్సిపాల్ సీతారాం ప్రసాద్ కళాశాల, బత్తుల శ్రీకాంత్, రమేష్, బాబురావు,లకపతి, హెచ్వోడి లు మునీర్, కృష్ణమోహన్, రవికిరణ్, పాషా, వినోద్,ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటిలో డ్రైడే పాటించే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలి

అలాగే వైకుంఠధామాలు, సేగ్రిగేషన్ షెడ్, పల్లె ప్రకృతి వనాలు, ఇతర కమ్యూనిటీ ప్రాంతాలను పరిశీలించి కలుపు మొక్కలను, పిచ్చి పొదలు తొలగింపుకు చర్యలు చేపట్టాలని, ఇట్టి పనులకు ఉపాధి హామీ పథకం కూలీలు, గ్రామపంచాయతీ సిబ్బంది సేవలను వినియోగించుకోవాలని చెప్పారు. అవెన్యూ ప్లాంటేషన్ పరిశీలించి పడిపోయిన చెట్లను సరిచేయాలని, చనిపోయిన మొక్కల స్థానంలో తిరిగి మొక్కలు నాటాలని చెప్పారు. హరితహారంలో నాటిన మొక్కల సంరక్షణ చర్యల్లో బాగంగా నీరు పోయాలని చెప్పారు.ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమంలో బాగంగా ప్రతి ఇంటిలో డ్రైడే పాటించే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని చెప్పారు.నర్సరీలను గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు విధిగా తనిఖీ చేసి మొక్కల సంరక్షణ చర్యలు, మొక్కలు పెంచుటకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ పేర్కొన్నారు.

# ఇల్లందు ఏరియా లో మల్టీ డిపార్ట్మెంటల్ టీమ్స్





ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)-సింగరేణి కాలరీస్ ఇల్లందు ఏరియా వర్క్ షాప్, జి.యం ఆఫీస్‌లలో శుక్రవారం మల్టీ డిపార్ట్మెంటల్ టీమ్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏరియా జనరల్ మేనేజర్ జాన్ ఆనంద్ హాజరై మాట్లాడుతూ ఇల్లందు ఏరియా లోని ఉద్యోగులందరికీ సింగరేణి సంస్థ ఉత్పత్తి, ఉత్పాదకత, సంస్థలో వాడుకలో ఉన్న మిషనరీ పనితీరు, ఉత్పత్తి వ్యయం, ఇల్లందు ఏరియా లో కంపెనీ భవిష్యత్తు, ప్రణాళికలు, కార్మికులకు సంస్థ అందించిన సంక్షేమ కార్యక్రమాలు, వచ్చే ఆర్థిక సంవత్సరంలో కంపెనీ ఉత్పత్తి లక్ష్యాలను సాధించడానికి కార్యచరణ ప్రణాళిక రూపొందించడం పై మల్టీ డిపార్ట్మెంటల్ టీమ్స్ లో తెలిపారు. అదేవిధంగా యంత్రాల పని గంటలు పెంచాలని, సంస్థ పై వినియోగదారుడు పెట్టుకున్న నమ్మకాని వమ్ము చేయకుండా నాణ్యమైన బొగ్గు ఉత్పత్తి అందించాలని, ఎటువంటి ప్రమాదాలు లేకుండా సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని కూడా జీ ఎం తెలిపారు. ఈ మల్టీ డిపార్ట్మెంటల్ సమావేశాలలో జే.కే ఓ.సి, కే.ఓ.సీ, వివిధ డిపార్ట్మెంట్లు, హాస్పటల్ నందు అన్ని ఏరియాలో ఉద్యోగులకి అవగాహన కల్పించామని తెలిపారు. అదేవిధంగా ఉద్యోగుల నుండి ఈ కార్యక్రమానికి సంభందించిన సలహాలు, సూచనలను కూడా తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ.టు.జి.యం మల్లారపుమల్లయ్య, అధికారుల సంఘం అధ్యక్షుడు శివ ప్రసాద్, ఏ.జి.ఎం(ఐ.డి)యం.గిరిధరరావు, ఏరియా ఇంజనీర్ నరసింహ రాజు, డి.జి.ఎం (పర్సనల్) జీవీ మోహన్ రావు, డి.జి.యం. వర్క్ షాప్ శేఖర్ బాబు, ఫైనాన్స్ మేనేజర్ మధు బాబు, సెక్యూరిటీ అధికారి అంజిరెడ్డి, సివిల్ అధికారి రవికుమార్, గుర్తింపు సంఘం బ్రాంచ్ సెక్రటరీ నజీర్ అహ్మద్, ప్రాతినిధ్యసంఘం ఉపాధ్యక్షుడు జె.వెంకటేశ్వర్లు, ఇతర అధికారులు, ఉద్యోగులు, పాల్గొన్నారు.

## పిఆర్‌టియు ఆవిర్భావ దినోత్సవాన్ని జయప్రదం చేయండి

– మండల అధ్యక్షులు దారావత్ రమేష్



ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)– స్థానిక జే కే కాలనీలోని సింగరేణి హైస్కూల్ ఎదురుగా నిర్వహించబోతున్న పిఆర్‌టియు 53వ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాన్ని ఇల్లందు పరిసర ప్రాంతాల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, ఉద్యోగులు, స్థానిక ప్రజా ప్రతినిధులు జయప్రదం చేయాలని మండల అధ్యక్షులు దారావత్ రమేష్ కోరారు. అదేవిధంగా సంఘ అభిమానులు స్వచ్ఛందంగా పెద్ద సంఖ్యలో హాజరై ఈ ప్రతిష్టాత్మకమైన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, ఇల్లందు మండల శాఖ తరపున ప్రతి ఒక్కరిని పేరుపేరునా విజ్ఞప్తి చేస్తూ ఆహ్వానిస్తున్నామని రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, విశిష్ట అతిథులుగా మున్సిపల్ చైర్మన్దమ్మాలపాటి వేంకటేశ్వర రావు, పి ఆర్ టి యు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు బానోతు రవి, ప్రత్యేక అతిథులుగా మండల విద్యాశాఖ అధికారి పిల్లి శ్రీనివాసరావు హాజరవుతారని రమేష్ తెలిపారు.

## ఘనంగా జాకీర్ హుస్సేన్ జయంతి వేడుకలు



బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్) – మండల పరిధిలోని సారపాక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భారతరత్న, దేశ మూడవ రాష్ట్రపతి జాకీర్ హుస్సేన్ జయంతి వేడుకలను మండల అధ్యక్షుడు దుగ్గెంపూడి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాకీర్ హుస్సేన్ చిత్రపటానికి పూలమాల వేసి ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ముస్లీం మైనార్టీ జిల్లా అధ్యక్షుడు మహిమూద్ ఖాన్, మండల నాయకులు కృష్ణ, చిరంజీవి, షేక్ మీరా, ప్రభాకర్, కిరణ్, గోనె రేణుక, కామేశ్వరి, వెంకటరావమ్మలు పాల్గొన్నారు.

## జూదం స్థావరంపై పోలీసు దాడులు



బూర్గంపాడు, సూర్య( మేజర్ న్యూస) – మండల పరిధిలోని అంజనాపురం గ్రామంలో బుధవారం రాత్రి జూదం స్థావరంపై పోలీసులు దాడులు నిర్వహించారు. ఎస్సైలు రాజ్ కుమార్ నాగభిక్షంలు గ్రామశివారులో జూదమాడుతున్న 8 మందిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.15,200 నగదు, 8 సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడులలో పోలీసు సిబ్బంది దుర్గారావు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేత్రపర్వంగా శివపార్వతుల కళ్యాణం





అన్నపురెడ్డిపల్లి, సూర్య( మేజర్ న్యూస్)– మండల కేంద్రంలోని శైవ క్షేత్రం శ్రీ భ్రమరాంబ సమేత మల్లిఖార్జున స్వామి దేవస్థానంలో గురువారం మాస శివరాత్రిని పురస్కరించుకొని శివపార్వతుల కళ్యాణం నేత్రపర్వంగా జరిగింది. ఈ సందర్భంగా స్వామివారిని వివిధ రకాల పూలతో దివ్య మనోహరంగా అలంకరించి ప్రత్యేక సేవలతో తీర్చిదిద్దారు. ఆలయ మేనేజర్ పాకల వెంకటరమణ ఆదేశానుసారం స్వామివారి కల్యాణానికి పట్టు వస్త్రాలను ఆలయ సిబ్బంది అర్చకులకు అందజేశారు. స్వామివారికి యజ్ఞోపవితధారణ, జీలకర్ర బెల్లం, కన్యాదాన తంతు నిర్వహించిన అనంతరం మాంగల్యధారణ, ముత్యాలతలంబ్రాలు, వేదమంత్రాలతో జరిపించారు. శివపార్తుల కల్యాణ వేడుకను ఆలయ ప్రధాన అర్చకులు ఉటుకూరి సత్యనారాయణ శర్మ, సాయి శర్మ జరిపించారు. కళ్యాణికి విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు.

## గడ్డిగుట్ట శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లు పరిశీలించిన తూము చౌదరి

లక్ష్మీదేవిపల్లి సూర్య( మేజర్‌న్యూస్)– మండలపరిధిలోని వేపలగడ్డ గ్రామంలోని గడ్డిగుట్టలో ఫిబ్రవరి నెలలో జరిగే శ్రీ సమ్మక్క సారలమ్మ జాతరకు ప్రభుత్వం చేయిస్తున్న ఏర్పాట్లను జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు తూము చౌదరి గురువారం పరిశీలించి సూచనలు చేసారు . ఈ కార్యక్రమంలో పెదబాబు, పూణెం శ్రీనివాస్, సేవ గుమ్మడి ప్రసాద్, బట్టు శంకర్, జానకిరామ్, శ్రీను, ఆదినారాయణ, సర్వయ్య, అనంతరాములు, వడ్డీలు ఊకే సీతమ్మ, పగడయ్య తదితరులు పాల్గొన్నారు.



## మొండికుంట, మల్లెలమడుగు గ్రామాలలో శ్రమదానం

– పాల్గొన్న తహసిల్దార్.





అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)– ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేకపారిశుధ్యం లోభాగంగా మొండికుంట, మల్లెలమడుగు గ్రామపంచాయతీల పరిధిలోపంచాయతీ కార్యాలయం అంగన్వాడీ, హెల్త్ సెంటర్ పరిసర ప్రాంతాలలో శ్రమదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తహసిల్దార్ స్వర్ణ లత హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ ఇంటి ముందు ఉన్నటువంటి చెత్తాచెదారాలను తొలగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు కమటం నరేష్, బేతం రామకృష్ణ, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, రాగం మల్లయ్య, మానాది వెంకన్న, కమటం భరత్, కుమ్మరి బిక్షపతి, దంతాల జగదీష్, అంగన్వాడి, హెల్త్, సిబ్బంది వివోఏ లు తదితరులు పాల్గొన్నారు.

## దశదినకర్మలకు హాజరైన ఎంపీపీ.

అశ్వాపురం, సూర్య (మేజర్‌న్యూస్)– మండలపరిధిలోని మొండికుంట గ్రామంలో కె.వి.ఆర్ ఫంక్షన్ హాల్‌లో కాసరబాధ శాంతమ్మ దశదినకర్మలకు ఎంపీపీ ముత్తినేని సుజాత హాజరై నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కమటం నరేష్, మండల కో ఆప్షన్ ఎస్కే ఖదీర్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఓరుగంటి రమేష్, పోడియంఅనిల్ కుమార్, ఆవుల రవి తదితరులు పాల్గొన్నారు.



# మంచినీటి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలి

-జిల్లాలో 165 పాఠశాలల్లో గ్రంథాలయాల ఏర్పాటు
-నూతన అంగన్వాడీ భవనాలు
నిర్మాణానికి నిధులు మంజూరు
-జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల



కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్‌న్యూస్) – యాస్పిరేషన్ బ్లాక్ లో మంజూరైన పనులను సత్వరమే చేపట్టే విధంగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల అధికారుల ఆదేశించారు. గురువారం ఐడిఓసి కార్యాలయపు మినీ సమావేశపు హాలులో విద్య, వైద్య, గిరిజన సంక్షేమ ఇన్నినీరింగ్, పశు సంవర్ధక శాఖ, పంచాయతీరాజ్, మిషన్ భగీరథ, ఇరిగేషన్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మిషన్ భగీరథ మంచినీరు సరఫరా కానీ గ్రామాల్లో బోర్ వెల్స్ ఏర్పాటు ద్వారా మంచినీటి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని చెప్పారు. సోలార్ విద్యుత్ ద్వారా మంచినీరు సరఫరా చేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. చేపట్టిన పనులు నిరంతరాయంగా జరగాలని పనుల్లో జాప్యం చేయొద్దని ఆమె సూచించారు. జిల్లాలో 165 పాఠశాలల్లో గ్రంథాలయాలు ఏర్పాటుకు అనుమతులు జారీ చేసినట్లు చెప్పారు. అలాగే 274 పశువులకు చికిత్స చేయు ట్రెవిస్ ఏర్పాటుకు అనుమతులు మంజూరు చేసినట్లు చెప్పారు. 29 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పనకు 240 పనులు మంజూరు చేసినట్లు చెప్పారు. ఈ పనులకు మొత్తం రూ 2 కోట్ల 35 లక్షలు ఖర్చు కానున్నాయని చెప్పారు. అలాగే 20 నూతన అంగన్వాడీ భవనాలు నిర్మాణానికి రూ 3 కోట్లను మంజూరు చేసినట్లు చెప్పారు. నూతనంగా చేపట్టనున్న పనులకు ప్రతిపాదనలు పంపినట్లు ఆమె సూచించారు. అట్టి పనులకు సంబంధించి సమగ్ర అంచనా ప్రతిపాదనలు అందచేయాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో సిపిఓ శ్రీనివాసరావు, జిల్లా వైద్యాధికారి డాక్టర్ శిరీష, ఇంటర్మీడియట్ అధికారి సులోచన రాణి, మహిళా సంక్షేమ అధికారి విజేత, ఎపిఒ జనరల్ డేవిడ్ రాజ్, గిరిజన ఇంజనీరింగ్ అధికారి తానాజీ, పశుసంవర్ధక శాఖ డిడి డాక్టర్ పురంధర్, విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి, కొత్తగూడెం భద్రాచలం పంచాయతీరాజ్ ఈఈలు శ్రీనివాసరావు మంగ్య, మిషన్ భగీరథీ ఈఈ తిరుమలేష్, ఇరిగేషన్ అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

## షురూ అయిన గృహ జ్యోతి లబ్ధిదారుల ఎంపిక



లక్ష్మీదేవి పల్లి, సూర్య( మేజర్ న్యూస్)– రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఆరు గ్యారెంటీల అమల్లో భాగంగా గృహజ్యోతి పథకం ఒకటి. ఈ పథకంలో భాగంగా గృహ వినియోగదారులకు 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్ అమలుకు అర్హులను గుర్తించేందుకు లక్ష్మీదేవిపల్లి పరిధిలో విద్యుత్ శాఖ అధికారులు చర్యలు చేపట్టారు. బుధవారం ఇంటింటికీ వెళ్లి కరెంటు మీటర్ రీడింగ్ తీసే సిబ్బందితో కలిసి విద్యుత్ వినియోగదారుల నుంచి రేషన్ కార్డు, ఆధార్కార్డు, ఫోన్ నంబరు సేకరించి స్పాట్ బిల్లింగ్ మిషన్లో నమోదు చేయించారు. లక్ష్మీదేవి పల్లి మండలం లోని టౌన్ పరిధిలో సుమారు 5500 కరెంటు మీటర్లు ఉన్నాట్టు వారు తెలిపారు. అర్హులందరికీ ఈ పథకం వర్తింపజేసే దిశగా ముందుకు సాగుతున్నామని విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఏఓ డి.రవికుమార్, సబ్ ఇంజనీర్ ఎస్.శ్రీలక్ష్మి, ఎస్ఆర్ఓ ఎస్.నాగేంద్ర కుమార్, జెఎల్ఎం జి.రాధాకృష్ణ పాల్గొన్నారు.

# పార్లమెంట్ చారిత్రక ఘటనల్లో భాగస్వామ్యం కావడం నా అదృష్టం..!

- ఇదంతా కేసీఆర్ వల్లే సాధ్యమైంది
- మరో అవకాశం ఇస్తే మళ్లీ.. మీ ముందుకు..
- రాజ్యసభ లో ఎంపీ వద్దిరాజు వీడ్కోలు ఉపన్యాసం



కొత్తగూడెం,సూర్య (మేజర్‌న్యూస్) – రాజ్యసభ సభ్యుడిగా తన పదవీ కాలంలో చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోయే పలు ఘటనల్లో భాగస్వామ్యం కావడం తన అదృష్టమని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర అన్నారు. ఇలాంటి అదృష్టం కల్పించిన తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కు ఆజన్మాంతం రుణపడి ఉంటానని చెప్పారు. గురువారం రాజ్యసభ లో పదవీకాలం పూర్తయ్యే సభ్యులకు సభ వీడ్కోలు పలికింది. రిటైరయ్యే సభ్యులందరికీ.. ఛైర్మన్ జగదీప్ ధన్ ఖడ్ మాట్లాడే అవకాశం కల్పించారు. ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ముగింపు ఉపన్యాసం ఇచ్చారు. తమ పార్టీ అధినేత కేసీఆర్ కు ధన్యవాదాలు తెలుపుతూ తన ఉపన్యాసాన్ని మొదలు పెట్టిన రవిచంద్ర పదవీకాలంలో సహకరించిన అప్పటి, ప్రస్తుత రాజ్యసభ చైర్మన్లు వెంకయ్య నాయుడు, జగదీప్ ధన్ ఖడ్, పార్లమెంటరి పార్టీ నేత కే. కేశవరావు, పెట్రోలియం సహజవాయువు పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ రమేష్ బిధూరి తదితరులకు రవిచంద్ర కృతజ్ఞతలు తెలిపారు. సభలో ఆయన మాట్లాడుతూ ఇరవై నెలల తన పదవీకాలంలో అటు పాత పార్లమెంట్, ఇటు కొత్త పార్లమెంట్ భవనాల్లో కూర్చునే అవకాశం దొరకడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఇదే సమయంలో రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి ఎన్నికలు రావడం అందులో ఓటు వేసే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. అనేక దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న మహిళా రిజర్వేషన్ బిల్లు పై ఇక్కడే ఇదే సభలో మా పార్టీ తరపున మాట్లాడే అవకాశం రావడం చారిత్రక సంఘటనగా భావిస్తున్నట్లు, ఆంధ్ర ప్రదేశ్ పునర్విభజన చట్టంలోని సమ్మక్క– సారలమ్మ గిరిజన యూనివర్సిటీ తన హయాంలో మంజూరు కావడం మరిచిపోలేని నేపథ్యంగా అదే చట్టంలో పేర్కొన్న విధంగా అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న తెలంగాణ లోని ఏదైనా ఒక సాగునీటి ప్రాజెక్టు కు జాతీయ హోదా కల్పించాలని, రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం ఉక్కు కర్మాగారం హామీల అమలుపై దృష్టి సారించాలని, బీసీ రిజర్వేషన్ బిల్లును అమలు పర్చాలని ప్రధాని నరేంద్ర మోడీ ని కోరారు. కేంద్రం నుంచి నిధుల మంజూరులో రాష్ట్రానికి సంపూర్ణ సహకారం అందించాలని విజ్ఞప్తి చేస్తూ చివరలో అధినేత కేసీఆర్ మళ్లీ తనను ఆశీర్వదిస్తే ఇదే సభలో తిరిగి అడుగిడుతానని ఆశాభావం వ్యక్తం చేస్తూ వద్దిరాజు రవిచంద్ర తన ఉపన్యాసాన్ని ముగించారు.

## గిరిజన ప్రజలకు అండగ కాంగ్రెస్ పార్టీ

–టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు



పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్) గిరిజన ప్రజల కోసం తమ పార్టీ అండగా నిలుస్తుందన్నారు టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు. పాల్వంచ మండలం, బంద్రుగుండ కోయగూంపులో పర్యటించిన నాగా సీతారాములు వాళ్ళ ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారెంటీలను వివరించారు. అన్ని అర్హతలు ఉన్నప్పటికీ అటవీశాఖలో నివసిస్తున్న నేపథ్యంలో పథకాల అమలులో ఇబ్బంది ఏర్పడే అవకాశం ఉందని అటవీశాఖ భూములను వదిలి బయటకు వచ్చి నివసిస్తామంటే అధికారులు, ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకుని వెళ్లి న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు. నిరుద్యోగ యువకులు, గిరిజనులకు న్యాయం చేయడమే ప్రధాన ధ్యేయంగా భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ భారత్ జోడో న్యాయ్ యాత్ర చేపట్టారని తెలిపారు. విద్య, ఉపాధితో పాటుగా జల్, జంగల్, జమీన్ కోసం కాంగ్రెస్ అండగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొండం వెంకన్న, కిసాన్ కాంగ్రెస్ పాల్వంచ మండల అధ్యక్షులు మెంటం రాము, కాంగ్రెస్ పార్టీ నాయకులు డిష్ నాగేశ్వరరావు, తాళ్లూరి సత్యనారాయణ, రమేష్, సురేష్, సుధాకర్, యువజన కాంగ్రెస్ నాయకులు బొల్లం ఉదయ్ కుమార్, ఎస్కె సత్తార్, ఓలపల్లి రాంబాబు, రాచబంటి నాగరాజు యాదవ్, సాయిముఖేష్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా మహాసభలను విజయవంతం చేయండి

గుండాల, సూర్య (మేజర్ న్యూస్)– ఈనెల 11వ తారీకున ఖమ్మం పట్టణంలో నిర్వహించే గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం 21వ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పిట్టల నాగేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటాచారి పిలుపునిచ్చారు. మహాసభల విజయవంతం కై మండల కేంద్రంలో గురువారం గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ వైద్యుల సమస్యలను పరిష్కరించి సంక్షేమ పథకాలు అందించాలని కోరారు. అధిక సంఖ్యలో గ్రామీణ వైద్యులు ఈ మహాసభలకు హాజరై విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా కమిటీ సభ్యులు టి రాము, ఎంసత్యం, కే రాములు, ఎండి మహమూద్, గుండాల మండల అధ్యక్షులు గొల్లపల్లి రమేష్, మండల ప్రచార కార్యదర్శి చెన్నా రాంబాబు, మండల కమిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఇల్లందు యూనియన్ బ్యాంకు మేనేజర్ పై మాజీ ఎమ్మెల్యే ఫిర్యాదు



ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–ఇల్లందు మండల రైతులను స్థానిక యూనియన్ బ్యాంకు మేనేజర్ లోహిత్ లోన్లు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నాడని మాజీ శాసనసభ్యులు గుమ్మడి నరసయ్య, ఎంపీటీసీ అబ్బీరా బిచ్చ ఖమ్మం యూనియన్ బ్యాంక్ రీజనల్ మేనేజర్ మహేందర్ రెడ్డి కి ఫిర్యాదు చేశారు. అనంతరం అనంతరం రీజినల్ మేనేజర్ కు వివరిస్తూ ఇల్లందు యూనియన్ బ్యాంకు మేనేజరు ఇతర మండలాలకు సంబంధించిన సుమారు 800 మంది రైతులకు పంట రుణాలు ఇచ్చారని, ఇల్లందు మండలానికి చెందిన 75 మంది రైతులకు మాత్రమే లోను ఇచ్చారని ఆర్ఎంకు చెప్పారు. గతంలో ఏ బ్యాంకు మేనేజర్ కూడా రైతులను ఈ విధంగా ఇబ్బంది పెట్టలేదని, వెంటనే ఇల్లందు యూనియన్ బ్యాంకు మేనేజర్ పై చర్యలు తీసుకొని సకాలంలో అర్హులైన రైతులందరికీ లోన్ ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఆర్ఎంను కలిసిన వారిలో అఖిల భారత రైతుసంఘం జిల్లా అధ్యక్షులు బుర్ర వెంకన్న,పార్టీ జిల్లా నాయకులు రేస్ సుభాష్ చంద్రబోస్, ఇల్లందు పట్టణ కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి, పార్టీ పట్టణ నాయకులు గుండాల వెంకన్న లు ఉన్నారు.

## ఆదర్శవంతమైన సర్పంచ్ దుగ్గి రామ్మూర్తి

సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ఘన సన్మానం

గుండాల, సూర్య (మేజర్ న్యూస్)– గుండాల మండలం సాయనపల్లి ఉపసర్పంచ్ గా, సర్పంచ్ గా దుగ్గి రామ్మూర్తి నీతివంతమైన పాలన అందించి,ప్రజల మన్ననలు పొందారని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు రేపాకుల శ్రీనివాస్ అన్నారు. గురువారం సాయన పల్లి లో దుగ్గి రామ్మూర్తి ని సిపిఎం గుండాల మండల కమిటీ ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద కుటుంబంలో జన్మించిన రామ్మూర్తి తనకు పార్టీ ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసి ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి సేవలు అందించారని కొనియాడారు. తన సొంత పనుల కంటే ప్రజల పని మిన్నగా భావించిన వ్యక్తి అని అభినందించారు. మండల నాయకులు తోలెం గోపి మాట్లాడుతూ వార్డు మెంబర్, ఉపసర్పంచ్ గా పని చేస్తున్న రామ్మూర్తి, సర్పంచ్ అకాల మరణంతో సర్పంచ్ గా బాధ్యతలు చేపట్టారన్నారు. గ్రామ పంచాయతీ అభివృద్దే ధ్యేయంగా, వివాదరహితుడు గా అందరి మన్ననలు పొందారని అన్నారు. దుగ్గి రామ్మూర్తి మాట్లాడుతూ భవిష్యత్తులో పేద ప్రజలకు అండగా పోరాడుతానని సర్పంచ్ గా అవకాశం కల్పించిన పెద్దలందరికీ దన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం ఆళ్లపల్లి మండల నాయకులు బొమ్మల కనకరాజు, రామకృష్ణ, ఎరెం రాజేష్,ఈసం శేఖర్, పార్వతి, శ్రీదేవి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# పర్పుల్ సొసైటీ ద్వారా రూ॥97500 విలువగల 15 కుట్టు మిషన్లు అందజేత

**చిత్తలూరిశ్రీనివాసరావు( పర్పుల్ డి ఎన్ ఏ సొసైటిఅధ్యక్షులు)**







**వైరాసూర్యమేజర్ న్యూస్:** మహిళలు బట్టలు కుట్టడం వచ్చి కొనుక్కోవటానికి సరియైన సంపాదన లేనటువంటి వారికి, ఆర్థికంగా ఎదిగే విధంగా సంపాదించడానికి కావలసిన సామాగ్రి, మార్గాలను సమకూర్చినట్లయితే వారు ఆర్థికంగా ఎదుగుతారని అటువంటి వారికి సహాయం చేయాలని ఉద్దేశంతో పర్పుల్ డీఎన్ఏ సొసైటీ స్థాపించడం జరిగిందని పర్పుల్ డిఎన్ఏ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు చిత్తలూరి శ్రీనివాసరావు అన్నారు. స్థానిక ఆర్యవైశ్య కళ్యాణమండపం నందు లయన్స్ క్లబ్ వైరా అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్ర రావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ రాబోయే రోజుల్లో వివిధ రకాలైన సేవా కార్యక్రమాలు చేయడానికి సంస్థ ముందుకు వస్తుందని విద్యార్థుల భవిష్యత్తును తీర్చే విధంగా ఆర్థిక సహాయాన్ని అందజేస్తుందని, నేడు జరిగిన కార్యక్రమంలో 97,500 విలువచేసే 15 కుట్టుమిషన్లు ఆయన అందజేసినారు. సొసైటీ చేసేటువంటి సేవా కార్యక్రమాలకు లయన్స్ క్లబ్ వైరా అద్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు ప్రణాళిక ప్రకారం కార్యక్రమాలు నిర్వహిస్తు మాకు సహకరిస్తున్నారని ఆయనను అభినందించినారు. రాబోయే రోజుల్లో వారితో కలిసి మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తామని ఆయన తెలిపినారు. ఈ కార్యక్రమంలో పర్పుల్ డిఎన్ఏ సొసైటీ ఉపాధ్యక్షులు చోడవరపు బద్రీనాథ్, చిత్తలూరి అఖిల్, కోశాధికారి చింతలపూడి వెంకటేశ్వరరావు మీల్స్ అండ్ వీల్స్ కోఆర్డినేటర్ చింతోజు నాగేశ్వరరావు, సహాయ కార్యదర్శి కొల్లా రాంబాబు, మాదినేని సునీత, తాడికొండ రాము, కట్ల సురేష్, చెరుకూరి శ్రీనివాసరావు, గజ్జల కృష్ణమూర్తి, మిట్టపల్లి భాస్కర్, రాయల శ్రీనివాసరావు, సుధాకర్, వైరా మండలంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన మహిళలు తదితరులు పాల్గొనినారు.

## క్రాంతి జూనియర్ కళాశాల ప్రాక్టికల్ సెంటర్ ను సందర్శించిన డి ఐ ఈ ఓ రవిబాబు



వైరాసూర్యమేజర్ న్యూస్: వైరాక్రాంతి జూనియర్ కళాశాల ప్రాక్టికల్ సెంటర్ ను సందర్శించిన డిఐఈఓ రవి బాబు సైన్స్ ప్రాక్టికల్ పరీక్షల తనిఖీలలో భాగంగా స్థానిక వైరాలోని క్రాంతి జూనియర్ కళాశాలను ఉమ్మడి ఖమ్మం జిల్లా డిఐఈఓ రవి బాబు సందర్శించారు. ఈ సందర్భంగా రవిబాబు ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు సెల్ ఫోన్ లకు విభిన్నమైన చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని,స్పష్టమైన ప్రణాళిక ద్వారా ఒత్తిడి లేకుండా పరీక్షలకు సన్నద్ధం కావాలని ఇంటర్మీడియట్ ఇంగ్లీష్ సబ్జెక్టుకు రూపొందించిన ప్రాక్టికల్స్ రికార్డు అదేవిధంగా ఫిబ్రవరి 19న ఎన్విరాన్మెంటల్ పరీక్షకు సంబంధించి 60 మార్కులకు థియరీ రికార్డుకు 40 మార్కులు కేటాయించారని ఈ విషయాల మీద స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని విద్యార్థులకు పలు సూచనలు సలహాలు చేశారు. అదేవిధంగా అధ్యాపకులకు పరీక్షల నిర్వహణ మీద పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్, డిపార్టుమెంటల్ ఆఫీసర్ జోజి రెడ్డి,హెచ్ వెంకటేశ్వరరావు, అధ్యాపకులు లింగారావు, కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## గొర్రెల పంపిణీ పథకం అమలు చేయాలి - జిఎంపిఎస్

**కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీని నిలబెట్టుకోవాలి - గాయం**

పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...గొర్రెల పంపిణీ పథకంలో బి లిస్ట్ అందరికీ కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే వెంటనే రూ.2 లక్షలు బ్యాంకు ఖాతాల్లోకి నగదు బదిలీ చేస్తామని ఇచ్చిన హామీని అమలు చేసి యాదవ్, కురుమల కుంటుంబాలను ఆదుకోవాలని గొర్రెల, మేకల పెంపకం దారుల సంఘం జియంపియస్ జిల్లా కమిటీ సభ్యులు గాయం తిరుపతిరావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. జిల్లాలో 11వేల మంది యాదవ్, కురుమలు గొర్రెల పంపిణీ పథకంలో భాగంగా మనిషికి రూ. 43,750/- చొప్పున రూ.48 కోట్ల 12 లక్షల 50 వేలు డిడీలు చెల్లించి బిఆర్ఎస్ ప్రభుత్వంలో 18 నెలలుగా వడ్డీలు చెల్లించారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో 100 రోజుల్లో బి లిస్ట్ యాదవ్, కురుమల లబ్ధిదారులందరికీ 2 లక్షలు చెల్లిస్తామని కొంత మంది కాంగ్రెస్ నాయకులు ప్రకటిస్తున్నారు. కానీ ఈ ప్రకటనలతో యాదవ్, కురుమలలో విశ్వాసం కలగటం లేదు. రాష్ట్రంలోనే అత్యధిక డీడీలు చెల్లించిన ఖమ్మం జిల్లాలో గత ప్రభుత్వం చేసిన మోసానికి యాదవ్, కురమలు బిఆర్ఎస్ ని ఓడించి కాంగ్రెస్ ని గెలిపించడంలో కీలక పాత్ర పోషించిన విషయం గమనించాలని కోరారు. జిల్లాలో ముగ్గురు మంత్రులు ఈ సమస్యపై ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి తక్షణమే నగదు బదిలీ చేయించాలని కోరారు. జిల్లాలో కొంతమంది వెటర్నరీ అధికారులు అత్యుత్సాహం చూపిస్తూ డీడీలు వాపస్ తీసుకోండని దరఖాస్తు ఫారాలు పంపిణీ చేస్తున్నట్టు తమ దృష్టికి వచ్చిందన్నారు. ఇదే అధికారులు గతంలో డిడీలు కట్టించడంలోనూ అతి ఉత్సాహం చూపించారని అన్నారు. ఇటువంటి చర్యలతో యాదవ్ కురుమల కుటుంబాలను ఆవేదనకు గురి చేయడం సరైనది కాదన్నారు. గత ప్రభుత్వంపైన కలెక్టరేట్ ముందు జియంపియస్ ఆధ్వర్యంలో ఐదు వేల మంది యాదవ్ కురుమలతో మహాధర్నా నిర్వహించిన సందర్భంగా కాంగ్రెస్ పెద్దలు ఆ ధర్నాకి మద్దతు ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో దృష్ట్యా కాంగ్రెస్ ప్రభుత్వం ఈ సమస్యపై తక్షణమే స్పందించాలని జిఎంపిఎస్ కోరుతుందన్నారు.



## వైరాలో కొప్పు రావూరి స్టీల్ ఐరన్ సిండికేట్ ను ప్రారంభించిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి సతీమణి మల్లు నందిని



వైరాసూర్యమేజర్ న్యూస్: వైరా నియోజకవర్గ కేంద్రం లో శాంతినగర్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన కొప్పురావూరి స్టీల్ బిల్డింగ్ సొల్యూషన్స్ హోల్ సేల్ వ్యాపారాన్ని డిప్యూటీ సీఎం మల్లు భట్టి సతీమణి మల్లు నందిని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువాళ్ల దుర్గాప్రసాద్ ప్రారంభించారు ఈ సందర్భంగా మల్లు నందిని మాట్లాడుతూ వైరా నియోజకవర్గ కేంద్రంలో కొప్పురావూరి సిమెంటు ఐరన్ హోల్సేల్ వ్యాపారాన్ని ప్రారంభించడం అభినందనీయమని అన్నారు.గ్రామీణ పట్టణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన సిమెంటు ఐరన్ ను అందించాలని కోరారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్. రాష్ట్రమాజీమార్క్ ఫెడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్. కొప్పురావూరి వెంకటకృష్ణ కృష్ణమూర్తి కొప్పురావూరి స్టీల్ సిండికేట్ నిర్వాహకులు కొప్పు రావూరి శబరినాథ్.వర్తక సంఘం అధ్యక్షులు వనమావిశ్వేశ్వరరావు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వెంకట నర్సిరెడ్డి పలువురు ప్రముఖులు వ్యాపారులు పాల్గొన్నారు.



# పాలిటెక్నిక్ కాలేజీలో మౌలిక సదుపాయాలు కల్పిస్తాం

**సత్యసాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో పాలిటెక్నిక్ కాలేజీ విద్యార్థులకు దుస్తుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని విక్రమార్క**



మధిర :సూర్య (మేజర్ న్యూస్) మధిర ( ఖాజీపురం) ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీ లో గురువారం సత్యసాయి సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు దుస్తులు పంపిణీ కార్యక్రమానికి చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆర్థిక ప్రణాళిక,విద్యుత్ శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ ఖమ్మం పార్లమెంటరీ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు మల్లు నందిని విక్రమార్క హాజరై ఆమె చేతులు మీదుగా విద్యార్థులకు దుస్తుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు దుస్తులు పంపిణీ కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. సత్యసాయి సేవా ట్రస్ట్ చేస్తున్న కార్యక్రమాలు అభినందనీయమన్నారు.కళాశాల యాజమాన్యం కోరిన విధంగా ప్రభుత్వం తరపున మౌలిక సదుపాయాలు ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమములో వివిధ హోదాల్లో ఉన్న కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్ వద్ద ఉద్రిక్తత...!

## ఇంటూరి శేఖర్ అరెస్ట్ పై బీఆర్ఎస్ నాయకులు ఆందోళన

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

డీసీసీబీ డైరెక్టర్ ఇంటూరి శేఖర్ అరెస్ట్ పై బీఆర్ఎస్ నాయకులు పోలీస్టేషన్ లో ఆందోళన నిర్వహించారు. గురువారం తెల్లవారు జామున ఇంటూరి శేఖర్ అరెస్ట్ చేసి నేలకొండపల్లి పోలీస్ స్టేషన్ కు తీసుకొచ్చిన విషయం విధితమే.విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు,ఎమ్మెల్సీ తాతా మధు ఆయన అనుచరులు హడావుడి చేశారు.శేఖర్ తో పాటు మరో ముగ్గరును అక్రమంగా అరెస్ట్ చేశారని ఆరోపిస్తూ పోలీస్ స్టేషన్ లోకి ఎమ్మెల్సీ దూసుకొచ్చారు.పోలీసుల తో వాగ్వివాదం కు దిగారు. ఈ సందర్భంగా తాతా మధు మాట్లాడుతూ....శేఖర్ తో పాటు మరో ముగ్గరు ను అక్రమంగా అరెస్ట్ చేయటాన్ని తీవ్రంగా ఖండించారు.టెర్రరిస్టులాగా అరెస్ట్ చేశారని .



ఆరోపించారు.మెన్న ఎన్నికలలో కాంగ్రెస్ కు వ్యతిరేకంగా పని చేసిన వారిపై కేసులు పెడుతున్నారని అన్నారు. అధికార పార్టీ అడుగులకు మడుగులు ఒత్తుతున్నారని ఆయన అన్నారు. అధికారులు ఇబ్బంది పెడతారని హెచ్చరించారు. ముందుగా నోటీసులు ఇవ్వకుండా ఎలా అరెస్టు చేస్తారని అన్నారు. అధికారం ఎవరికి శాశ్వతం కాదని వారికి ప్రజలే బుద్ధి చెబుతారని అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పలువురు పాల్గొన్నారు.

# అర్ధరాత్రి దేవాలయాల భూములలో మట్టి తరలింపు

**గ్రామస్తులు అడ్డుకున్న ఆగని అక్రమం...**
**పోలీసుల రంగ ప్రవేశం**
**దేవాదాయ శాఖ అధికారులు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు**







**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

ఖమ్మం జిల్లా లో మట్టి మాఫియా రెచ్చి పోతుంది. ఒక ప్రక్క ప్రభుత్వం పాలకులు,అధికారులు హెచ్చరిస్తున్నా ఆవేమీ తమకు పట్టనట్లుగా అర్ధరాత్రి కూడ మట్టి తవ్వకాలు చేపడుతున్నారు. అది కూడ ప్రభుత్వం భూములలో నిబంధనలకు విరుద్ధంగా తవ్వకాలు చేపట్టారు.నేలకొండపల్లి మండలం లోని అమ్మగూడెం లో ఉన్న శ్రీ రాజరాజేశ్వరీ,శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయాలకు చెందిన భూములు దాదాపు 42.17 ఎకరాల భూమి ఉంది.ఆ భూములలో మట్టి మాఫియా కు చెందిన కొంత మంది కన్ను పడింది.అంతే ఎలాంటి అనుమతులు లేకుండా జెసీబీలతో పెద్ద బావులను తీస్తూ దాదాపు 70 టిప్పర్ల వరకు మట్టిని తరలించారు. విషయం ను దేవాదాయ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వడంతో దేవాలయం ఈవోపీ నారాయణ చార్యులు ఘటనా స్థలం కు చేరుకుని హెచ్చరికలు జారీ చేశారు.అప్పటికి తాత్కాలికంగా ఆపేశారు. ఈవో వెళ్ళగానే వెంటనే అక్రమార్కులు మళ్ళీ ప్రారంభించారు. చివరకు అర్ధరాత్రి మట్టిని తరలిస్తుండగా గ్రామస్తులు అడ్డుకున్నారు.సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలం కు చేరుకొని టిప్పర్లు జెసిపిని స్వాధీనం చేసుకున్నారు. దేవదాయ శాఖ ఇన్స్పెక్టర్ సమత ఈవోపీ నారాయణ చర్యలు గురువారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు నేరకొండపల్లి ఎస్ఐ బి సతీష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఏన్కూరులో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్.



ఏన్కూర్ సూర్య మేజర్ న్యూస్ :ఏన్కూరు మండలంలో అధికారులు ప్రత్యేక శానిటేషన్ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈనెల 14 వరకు ఈ కార్యక్రమాలు జరగనున్నాయి. గురువారం ఏన్కూర్ లో పిచ్చి మొక్కలతో పాటు మురికి కాలువల్లో పూడిక తీయించి శుభ్రం చేసి నీరు నిల్వ ఉండకుండా మురికి నీరు సాఫీగా పారేలా చర్యలు తీసుకున్నారు. మిగతా గ్రామాల్లో కూడా ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఆరెంవరలక్ష్మి, ఎం డి ఓ వేణుమాధవ్, ఎం పి ఓ జీవి నారాయణ, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆశ్రమ ఉన్నత పాఠశాల తనిఖీ



ఏన్కూరు సూర్య మేజర్ న్యూస్:మండల పరిధిలోని మూలపోచారం గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలను గురువారం ఐటీడీఏ నుండి స్పెషలాఫీసర్ ఎస్ విజయ్ తనిఖీ చేశారు. విద్యార్థులకు అందిస్తున్న స్పెషల్ మెను,ను ఐటీడీఏ నుంచి అందించిన మెటీరియల్ ను, ప్రత్యేక టైం టేబుల్ ను, పరిశీలించారు. పరిసరాలను పరిశీలించారు. 10వ తరగతి విద్యార్థులతో మాట్లాడారు. ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు.10 వ తరగతిలో నూరు శాతం ఫలితాలు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మధిర మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు ధారా బాలరాజుకి మాతృవియోగం

నివాళులు అర్పించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని విక్రమార్క



మధిర :సూర్య (మేజర్ న్యూస్) మధిర మండలం ఆత్కూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ మండల పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు దారా బాలరాజు మాతృమూర్తి దారా నాగరత్నమ్మ గురువారం స్వర్గస్తులైనారు.
ఈ విషయం తెలిసిన తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని ధారా బాలరాజు నివాసానికి వెళ్లి నాగరత్నమ్మ పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి దారా బాలరాజు కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వీరితోపాటు తెలంగాణ టిడిపి ఉపాధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం మునిసిపాలిటీ 10వ వార్డు కౌన్సిలర్ వాసు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జవ్వాజి ఆనందరావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ కోటా రాంబాబు మరియు వార్డు కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీలో వివిధ హెూదాల్లో ఉన్న నాయకులు కార్యకర్తలు జర్నలిస్టులు తదితరులు నాగరత్నమ్మ అర్థిక దేహానికి నివాళులర్పించారు

## గోపాలమిత్ర ఉచిత పశు వైద్య శిబిరం విజయవంతం

కల్లూరు సూర్య న్యూస్ ఫిబ్రవరి (8) :మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామంలో పశుగణాభివృద్ధి , పశు సంవర్ధక శాఖ నిర్వహించిన ఉచిత పశువైద్య శిబిరం , ముద్ద చర్మ వ్యాధి (ఎల్ ఎస్ డి)టీకాలు పశు వైద్యాధికారి డా, కె మమత ఘనంగా ప్రారంభించారు. అనంతరం ఆమె రైతులతో మాట్లాడుతూ, ఈ శిబిరంలో పశువులకు గర్భాశయ వాపు, గర్భాశయంలో చీము చేరడం, పడ్డలలో గర్భాశయ పెరుగుదల లోపం, అండాశయ లోపాలకు చికిత్స చేయడం జరిగిందని , పశువులకు చూడి పరీక్షలు, ఎదకు వచ్చిన పశువులకు కృత్రిమ గర్భధారణ చేయడం,దూడలకు నట్టల నివారణ మందులు తాగించడం జరిగిందని, అందులో భాగంగా, కృత్రిమ గర్భధారణ చేసిన పశువులు 5 గర్భకోశ వ్యాధి చికిత్స చేసిన పశువులు 46 పశువులు తిరిగి కట్టడానికి కారణాలు, చూడి పశువుల యాజమాన్యం, దూడలలో రక్త హీనత నిర్మూలన గురించి ఆమె రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమం లో వియల్ఓ శ్రీనివాస్, జే వీ ఓ రాధాకృష్ణ, రామకృష్ణ ,సూపర్ వైజర్ వెంకటేశ్వర్లు, గోపాలమిత్ర అప్పారావు,విజయ్ కుమార్, హనుమంతు, పి.వెంకటేశ్వర్లు, కృష్ణ ప్రసాద్, రవి , కందిమల్ల విజయభాస్కరరావు గ్రామ రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ లీడర్లపై కక్ష్యపూరితంగా వ్యవహరిస్తున్నారు

**అన్ని అనుమతులతో గుడికి రోడ్డు వేయించారు.**
**కార్యకర్తలు ఆందోళన చెందొద్దు.**
**విలేకరుల సమావేశంలో ఎమ్మెల్సీ తాతా మధు,మాజీ ఎమ్మెల్యేలు కందాల,సండ్ర.**



ఖమ్మం (సూర్య బ్యూరో) ప్రభుత్వం మారగానే రాష్ట్ర వ్యాప్తంగా బిఆర్ఎస్ లీడర్లపై కక్ష్యపూరితంగా వ్యవహరిస్తున్నారని, ఇది సరైన పద్ధతి కాదని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు,ఎమ్మెల్సీ తాతా మధు,మాజీ ఎమ్మెల్యేలు కందాల ఉపేందర్ రెడ్డి,సండ్ర వెంకట వీరయ్య వ్యాఖ్యానించారు. గురువారం బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.జీళ్ళచెర్వు డైరెక్టర్ ఇంటూరి శేఖర్ అరెస్ట్ ను తీవ్రంగా ఖండించారు.గత 10 ఏళ్ళు పాలన ఎలా జరిగిందో,ఈ రెండు నెలల్లో ఏమి జరుగుతోందో ప్రజలు గమనించాలన్నారు.జీఓ నెంబర్ 58,59 వల్ల ఎవరు లబ్ది పొందారో వివరాలు బయటకు తీయాలని రెవెన్యూ మంత్రిని డిమాండ్ చేశారు.అఖిల పక్షంతో నిజనిర్ధారణ కమిటీ వేసి తప్పులను బహిర్గతం చేయాలన్నారు.మేము అధికారంలో ఉన్నప్పుడు ఎక్కడ ప్రోటోకాల్ లో ఇబ్బంది రాలేదని గుర్తు చేశారు. ఈరోజు అధికార పార్టీ కనీసం సమాచారం కూడా ఇవ్వడం లేదన్నారు.అధికారులకు ఫోన్లు చేసి,బిఆర్ఎస్ పార్టీ లీడర్లకు పనులు చేయొద్దని ఒత్తిడి తీసుకొస్తున్నారని తెలిపారు. జిల్లాలో అభివృద్ధి లేదు.59 జీఓ,మట్టి కేసుల వేధింపులు తప్ప ఏమిలేదని ఆరోపించారు.ఇంటూరి శేఖర్ నేషనల్ హైవే కు అవసరమయిన మట్టిని అందించారని తెలిపారు.కేసు ఎందుకు పెట్టారో అధికారుల వద్ద సమాధానం లేదన్నారు.తనకు,శేఖర్ కు వ్యాపార సంబంధాలున్నాయని సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేయడాన్ని తాతా మధు ఖండించారు. సంబంధాలు ఉన్నాయని నిరూపిస్తే, ఎమ్మెల్సీ పదవికి రిజైన్ చేస్తానని సవాల్ స్వీకరించాలని మధు అన్నారు.అధికారులు విధుల్లో వివక్ష చూపొద్దన్నారు.అధికార పార్టీ బెదిరింపులకు ఎవరు భయపడొద్దన్నారు.మాకు జైళ్లు కొత్త కాదన్నారు.ప్రజల కు ఇచ్చిన హామీలు నెరవేర్చలే కానీ,చిల్లర రాజకీయాలు చేయొద్దని తెలిపారు. ఈనెల 13న నల్గొండలో జరిగే కేసీఆర్ సభను సక్సస్ చేయాలని పిలుపునిచ్చారు. అక్రమ కేసులపై న్యాయ పోరాటం చేస్తామన్నారు.జీళ్ళ చెరువు గ్రామస్థుల కోరిక మేరకు గుట్టపైన టెంపుల్ కు వెళ్ళడానికి ,తన సొంత నిధులు మంజూరు చేశానని కందాల ఉపేందర్ రెడ్డి అన్నారు.అప్పుడు ఉన్న ఆలయ ఈవో కూడా పర్మిషన్ ఇచ్చారని కందాల స్పష్టం చేశారు. వ్యక్తులను టార్గెట్ చేయడం సరికాదని సండ్ర వెంకట వీరయ్య అన్నారు.అధికార పార్టీకి అధికారులు సహకరించొద్దని సండ్ర విజ్ఞప్తి చేశారు.నాలుగు పోలీస్ స్టేషన్ లు మార్చి భయభ్రాంతులకు గురిచేసి,ఇంటూరి శేఖర్ ను అరెస్ట్ చేయడం సరికాదన్నారు.మీకు ప్రజలు అధికారం ఇచ్చింది,పాలించడానికి కానీ కక్ష్యపూరితంగా వ్యవహరించడానికి కాదని సండ్ర అన్నారు.ఈ సమావేశంలో డీసీసీబీ చైర్మన్ కూరకుల నాగభూషణం, బిఆర్ఎస్ పార్టీ లీడర్లు బెల్లం వేణు,వరప్రసాద్, పాల్గొన్నారు.

# పెంపుడు కుక్కల పనిచేస్తున్న బాల్కసుమన్...



కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)..బి ఆర్ ఎస్ పార్టీకి బాల్క సుమన్ పెంపుడు కుక్కల పనిచేస్తున్నడాని,అధికారం రాలేదని పిచ్చెక్కి మాట్లాడితే సహించేది లేదని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పెద్దమునగాల గ్రామం మాజీ సర్పంచ్ పరికపల్లి.శ్రీను ఎచ్చరించారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై చెన్నూరు నియోజకవర్గ మాజీ ఎం ఎల్ ఏ బాల్కసుమన్ మాట్లాడుతున్న అనుచిత వ్యాఖ్యలు త్రీవరంగా ఖండిస్తూ ఆయన దిష్టిబొమ్మను గురువారం దగ్ధం చేశారు.మండలంలోని పెద్దమునగాల గ్రామంలో జరిగిన ఈ కార్యక్రమ%శీ%లో పరికపల్లి.శ్రీను మాట్లాడుతూ..కేసీఆర్ పామ్ హౌస్ లో కుక్కలాగ బ్రతికే నువ్వు కేటీఆర్ ను అడ్డం పెట్టుకొని చేసిన అక్రమాలు,భూ కబ్జాలు ఆగడాలను సహించలేక నిన్ను నీ పార్టీని గద్దె దింపితే ఇంకా నీకు బుద్ధిరాలేదాని హితవు పలికారు. గతంలో బి ఆర్ ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కేసీఆర్ ఎవ్వరిని లెక్కచేయకుండా,విలేకర్ల అడిగిన సమాధానలకు వివరణ ఇవ్వకుండా తను మాట్లాడిన రెండా మాటలు,భూతు పురాణాలు ఒక్క సారి వెనక్కి చూసుకోవాలని తెలిపారు.ఇంకొక సారి నీ స్థాయిని మరచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని విమర్శిస్తే సహించేది లేదని,వెంటనే క్షేమాపన చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# సన్నగిల్లుతున్న ప్రజల కొనుగోలు శక్తి

**-ప్రజా సమస్యలు**
**చర్చనీయాంశాలు కావాలి**
**పోగుపడుతున్న సంపద**
**-సెమినార్ లో ప్రొఫెసర్ నాగేశ్వర్**



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):** దేశ ఆర్థిక వ్యవస్థ శరవేగంగా పెరుగుతుందని పాలకులు బాకాలు ఊదుతున్న సమయంలో ప్రజల కొనుగోలు శక్తి తగ్గుతుందనే విషయాన్ని తెలుసుకోవాల్సిన అవసరం ఉందని ప్రముఖ విశ్లేషకులు, మాజీ శాసన మండలి సభ్యులు ప్రొఫెసర్ నాగేశ్వర్ తెలిపారు. ప్రజల కొనుగోలు శక్తి పెరగకుండా పారిశ్రామికాభివృద్ధి జరగదని ఆయన తెలిపారు. ప్రజల సమస్యలు కాకుండా ఇతర అనేక అంశాలు చర్చనీయాంశం అవుతున్నాయని ఇది సరైనది కాదని ఆయన స్పష్టం చేశారు. కార్మిక -సంఘాలు, రైతు సంఘాలు, వ్యవసాయ కార్మిక సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో గురువారం భక్తరామదాసు కళాక్షేత్రంలో ఈనెల 16న సార్వత్రిక సమ్మె ఆవశ్యకత అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. సెమినార్కు ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ నాగేశ్వర్ హాజరయ్యారు. తోట రామాంజనేయులు, జి. రామయ్య, కళ్యాణం వెంకటేశ్వరరావు, ఎండివై పాషా, నరేష్ మోహన్ నాయుడు, ఐ. వెంకన్న అధ్యక్ష వర్గంగా వ్యవహరించిన సెమినార్లో ప్రొఫెసర్ నాగేశ్వర్ మాట్లాడుతూ, అతి త్వరలో సార్వత్రిక ఎన్నికలు జరుగుతున్న సమయంలో ఈనెల 16న సమ్మె ఏమిటన్న చర్చ సాగుతుందని,ఎన్నికల నేపథ్యంలో దేశ వ్యాప్తంగా నెలకొన్న -నిరుద్యోగం, ఉపాధి, సామాన్యుల సమస్యలు ఎజెండాగా ఉండాల్సిన నేపథ్యంలో వాటి ప్రస్తావనే జరగడం లేదని నాగేశ్వర్ తెలిపారు. అయోధ్య రామున్ని పెట్టాం,పాకిస్తాన్ ను ఓడిస్తాం, చైనాను తరిమికొడతాం, పార్లమెంటులో ఏదో ఏర్పాటు చేశామంటూ ఓట్లు అడుగుతున్నారని



వీటితో పాటు భావోద్వేగాలను రెచ్చగొడుతూ విపక్ష పార్టీలను బలహీనపరుస్తున్నారని నాగేశ్వర్ తెలిపారు. ఇండియా కూటమి నుంచి కొందరిని బయటకు లాగుతున్నారని నాగేశ్వర్ తెలిపారు. మీడియా సైతం ప్రజల -సమస్యలకు ప్రాధాన్యత నివ్వడం లేదని ఈనెల 16న సార్వత్రిక సమ్మెపై మీడియాలో చర్చే లేదన్నారు. రైతులు, కార్మికులు, పేదల సమస్యలను సామూహికంగా, సంఘటితంగా దేశం ముందు ఉంచేందుకే కార్మికులు, కర్షకులు, రైతులు సమ్మెను తలపెట్టారని నాగేశ్వర్ తెలిపారు. ఒక సామూహిక డిమాండ్ ను అటు పాలకుల దృష్టికి ఇటు ప్రజల దృష్టికి తీసుకు వచ్చే ప్రయత్నమే ఈనెల 16న పారిశ్రామిక గ్రామీణ బంద్ అని నాగేశ్వర్ తెలిపారు. కార్యక్షేత్రంలో పాలకుల విధానాలను వ్యతిరేకించే వారు తిరిగి ఆ పాలకులకే ఓట్లు వేయడం దురదృష్ట కరమన్నారు. దేశంలో 47.5 శాతం సంపద ఒక్క శాతం మందిలో ఉందని 10 శాతం మంది చేతిలో 72 శాతం ఆదాయం ఉందని నాగేశ్వర్ విశ్లేషించారు. అత్యధిక ఆదాయం కొద్ది మంది చేతుల్లో ఉందని అందుకే భారత ఆర్థిక వ్యవస్థ 7.3 శాతం జీడిపి నమోదైన సామాన్యుల జీవితాల్లో ఆర్థిక మెరుగుదల కనిపించడం లేదన్నారు. అత్యధిక ఆదాయం కొద్ది మంది చేతుల్లో ఉండగా 22 కోట్ల మంది 375 రూపాయల రోజు సంపదనతో బతుకు తుంటే గౌతమ్ అదానీ రోజు ఆదాయం రూ.1600 కోట్లు అన్నారు. ప్రజల కొనుగోలు శక్తి పెరగకుండా దేశ ఆర్థికవ్యవస్థ పెరిగినా ప్రమాదమేనన్నారు. రానున్న కాలంలో ప్రజా సమస్యలు ఎజెండాగా సాగేందుకు, పరిష్కారం జరిగేందుకు సమ్మె దోహద పడుతుందన్నారు. ఈ సెమినార్లో సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, పోటు ప్రసాద్, సిపిఎంనాయకులు యర్రా శ్రీకాంత్, సాయిబాబు, సిపిఐ (ఎంఎల్) ప్రజాపంథా నాయకులు రాయల చంద్రశేఖర్, గోకినేపల్లివెంకటేశ్వరరావు, రైతు సంఘాల నాయకులు దొండపాటి రమేష్, కొండపర్తి గోవిందరావు, బొంతు రాంబాబు, మాదినేని రమేష్, -తిమ్మిడి హన్మంతరావు, కార్మిక సంఘాల నాయకులు శింగు నర్సింహారావు, జలీల్, తుమ్మ విష్ణువర్ధన్ కే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# 11 న కావ్య హాస్పిటల్ లో మెగా హెల్త్ క్యాంప్ : డాక్టర్ కావ్య చంద్



ఖమ్మం, సూర్య ప్రతినిధి:: ఖమ్మం నగరంలో ని స్టేషన్ రోడ్ లో గల కావ్య హాస్పిటల్స్ లో ఈనెల 11 మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించనున్నట్లు కావ్య హాస్పిటల్ అధినేత డాక్టర్ కావ్య చంద్ పేర్కొన్నారు. కావ్య హాస్పిటల్ ఖమ్మం లో విజయవంతముగా రెండోవ వార్షికోత్సవం జరుపుకుంటున్నా సందర్భంగా మెగా హెల్త్ క్యాంపును 11 న ఉదయం ఆరు గంటల నుంచి మధ్యాహ్నం మూడు గంటల వరకు వైద్య శిబిరం నిర్వహించబడుతోందిని తెలిపారు.క్యాంప్ అడ్రస్ కావ్య హాస్పిటల్స్ పులిపాటి ప్రసాద్ కాంప్లెక్స్, స్టేషన్ రోడ్ – ఖమ్మం లో సంప్రదించగలరని తెలిపారు. అపార్ట్మెంట్ కోసం సంప్రదించాల్సిన సెల్ నెంబర్లు, 7013911469, 9704617383, 9603202799, 8886565498 అందరు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని తెలిపారు.

# మామిళ్ళ గూడెం శ్రీ చైతన్య టెక్నో స్కూల్ లో ఎస్సె రైటింగ్ కాంపిటీషన్..

ఖమ్మం సూర్య ఎడ్యుకేషన్ న్యూస్..ఖమ్మం జిల్లా స్థానిక మామిళ్లగూడెం శ్రీ చైతన్య టెక్నో స్కూల్ లో వి జి ఆర్ డయాబెటిస్ హాస్పిటల్స్ విజయవాడ వారిచే ఎస్సే రైటింగ్ కాంపిటీషన్ ను 6 వ తరగతి నుండి 10 వ తరగతి వారికి నిర్వహించారు ప్రతి తరగతి కి ముగ్గురు ఎంపిక అయ్యారు . ఇందులో ప్రతిభ కనబరిచిన వారికి పాఠశాల చైర్మన్ మల్లంపాటి శ్రీధర్ , డైరెక్టర్ శ్రీవిద్య వారిని అభినందిస్తూ మొమెంటోస్ సర్టిఫికెట్స్ బహుకరించారు . ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ మల్లంపాటి శ్రీధర్ , డైరెక్టర్ శ్రీవిద్య , డీజీఎం చేతన్ ,ప్రిన్సిపల్ నీరజ , అకాడమిక్ కోఆర్డినేటర్ కృష్ణారావు , డీన్ రామ్ ,ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు

# స్టైపెండరీ క్యాడెట్ ట్రైనీ పోలీసు కానిస్టేబుల్ ల శిక్షణకు సిద్ధమైన సీటీసీ

## సిటీ పోలీస్ ట్రైనింగ్ సెంటర్ ను సందర్శించి పోలీస్ కమిషనర్





ఖమ్మం (సూర్య బ్యూరో):త్వరలో ప్రారంభం కానున్న స్టైపెండరీ క్యాడెట్ ట్రైనీ పోలీసు కానిస్టేబుళ్ల శిక్షణ కోసం పోలీస్ శిక్షణ కేంద్రం పూర్తిస్థాయి ఏర్పాట్లతో సిద్ధంగా వుందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. తెలంగాణ పోలీస్ నియామక మండలి ద్వారా ఎంపికైన పోలీస్ కానిస్టేబుళ్ల కు శిక్షణ నిచ్చేందుకు సిద్ధంగా వున్న సిటీ శిక్షణ కేంద్రాన్ని గురువారం పోలీస్ కమిషనర్ సందర్శించి పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ,స్టైపెండరీ క్యాడెట్ ట్రైనీ సివిల్ పోలీసు కానిస్టేబుల్ అభ్యర్థులు శిక్షణ కోసం రానున్నారని తెలిపారు. పోలీస్ కానిస్టేబుళ్ల శిక్షణ నిచ్చేందుకు అవసరమైన మౌలిక సదుపాయాలతో పాటు శిక్షణ తరగతుల నిర్వహణకు అధికారులు కసరత్తు పూర్తి చేసిన్నట్లు తెలిపారు.తెలంగాణ రాష్ట్ర పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డు ఆదేశాల మేరకు ఖమ్మం పోలీస్ శిక్షణా కేంద్రాలో 250 మంది అభ్యర్థులకు శిక్షణ ఇచ్చేలా ఏర్పాట్లు చేశామని తెలిపారు. శిక్షణా కేంద్రంలోని కంప్యూటర్ లాబ్ , గ్రంధాలయం, బ్యారెక్స్, బోజనశాల, మంచినీటి సౌకర్యం, విశ్రాంతి గదులు, తరగతి గదులు, విధ్యుత్ సరఫరా, అవుట్ డోర్, ఇండోర్ తరగతుల నిర్వహణ, ఇతర సదుపాయాలను స్వయంగా పరిశీలించారు. కార్యక్రమంలో ఏ .ఆర్ ఏసీపీ నర్సయ్య, పోలీస్ హౌసింగ్ బోర్డు డి. ఈ రామదాసు, ఏ.ఈ రామ్ చందర్, ఆర్. ఐ కామరాజు, తిరుపతి,సి. ఐ సర్వయ్య తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటుకు కార్యాలయాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్







ఖమ్మం, (సూర్య బ్యూరో)పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఏర్పాటు విషయమై జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి తో కలిసి గురువారం జూబ్లీపురా లోని పాత జిల్లా పౌరసంబంధాల అధికారి కార్యాలయాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కార్యాలయం నిర్మాణం ఎంతమేర ఉన్నది, భవనం పటిష్టతను అడిగి తెలుసుకున్నారు. కార్యాలయం పై అంతస్థులో నిర్వహించబడుచున్న లైబ్రరీని పరిశీలించి, ఎంత మంది లైబ్రరీకి వస్తున్నది, స్టడీ మెటీరియల్ ఇస్తున్నది, సౌకర్యాల గురించి అడిగారు. వచ్చే పోటీ పరీక్షలకు సిద్ధం అవుతున్నట్లు నిరుద్యోగ యువత తెలిపారు. లైబ్రరీకి వచ్చే వారికి కావాల్సిన సదుపాయాల గురించి ప్రతిపాదనలు సమర్పించవలసినదిగా డిపిఆర్వో ను ఆదేశించారు. కార్యాలయం ఆవరణలో గల యువజన సంక్షేమ అధికారి కార్యాలయ పాత భవనాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. రాములు నాయక్, డిపిఆర్వో ఎం.ఏ. గౌస్, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్, మునిసిపల్ ఇఇ కృష్ణలాల్, అదనపు పౌరసంబంధాల అధికారి వి. శ్రీనివాసరావు, ఎస్డీపివో నీలోహన, అధికారులు, తదితరులు ఉన్నారు.

## టీయూడబ్ల్యూజే (ఐ జే యు) రాష్ట్ర అధ్యక్షులు రాంనారాయణను పరామర్శించిన కాంగ్రెస్ శ్రేణులు



ఖమ్మం (సూర్య బ్యూరో) టియుడబ్ల్యూజే ఐ.జే.యు రాష్ట్ర ఉపాధ్యక్షులు సీనియర్ జర్నలిస్ట్ జర్నలిస్ట్ కట్టెకోల రామనారాయణ ను మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ ఖమ్మం నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహమ్మద్ జావిద్ స్థానిక 58 వ డివిజన్ నందు జర్నలిస్ట్ కాలనీలో నివాసముంటున్న సీనియర్ జర్నలిస్ట్ కట్టెకోల రామనారాయణ స్వగృహానికి వెళ్లి ఆరోగ్యం గురించి యోగక్షేమాలు అడిగి తెలుసుకొని పరామర్శించారు. మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ వీరితోపాటు ఈ పరామర్శ కార్యక్రమం లో ఖమ్మం నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహమ్మద్ జావిద్ 58 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాలబోయిన వెంకటేశ్వర్లు, రమేష్ గౌడ్, సంపేట ఉపేందర్ తదితరులు ఉన్నారు.

## మండలంలోని గాంధీపురంలో బెల్గావి ఎక్స్ప్రెస్ రైలు హాల్టింగ్..

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి ఫిబ్రవరి 8)బెల్గావి సికింద్రాబాద్భద్రాచలంరోడ్ ఎక్స్ప్రెస్(07335/07336) రైలును కారేపల్లి మండలం గాంధీపురం స్టేషన్లో గురువారం నుండి హాల్డింగ్ చేస్తున్నారు. గతంలో బెల్గావి ఎక్స్ప్రెస్ కాజీపేట వరకు మాత్రమే నడిచేది దానిని భద్రాచలం రోడ్ వరకు పొడిగించాలని, గాంధీపురంలో హాల్టింగ్ ఇవ్వాలని సామాజిక కార్యకర్త వేముల రాంమ్మూర్తి వినతులతో స్పందించిన రైల్వే అధికారులు గాంధీపురంలో రైల్వే స్టేషన్లో గురువారం నుండి రైలును అపుతున్నారు.దీంతో ఈప్రాంత ప్రజలు అనందం వ్యక్త చేస్తున్నారు.




## మహాలక్ష్మి పథకం దరఖాస్తుల ఇంటింటి సర్వే

### సర్వే పారదర్శకంగా ఉండాలి జిల్లా కలెక్టర్ విపి గౌతమ్...



చింతకాని సూర్య మేజర్ న్యూస్:-ప్రజాపాలన మహాలక్ష్మి పథకం దరఖాస్తుల సర్వే ప్రక్రియను జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ క్షేత్రస్థాయిలో తణిఖీ చేశారు. కలెక్టర్ గురువారం చింతకాని మండలం వందనం, పిడి విద్యా చందన పందిళ్ళపల్లి గ్రామాలలో సర్వే ప్రక్రియను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన సర్వే ప్రక్రియలో చేర్చిన అంశాలను పారదర్శకంగా పాటించాలని, మహాలక్ష్మి పథకం క్రింద రూ.500 లకు అందించే గ్యాస్ సిలిండర్ పథకాన్ని అర్హులైన లబ్ధిదారులకు అందించేందుకు త్వరితగతిన సర్వే ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. దరఖాస్తుల్లో గ్యాస్ ఏజెన్సీ పేరు, వినియోగదారుని నెంబరు పొందుపర్చని చోట వివరాలు సేకరించాలన్నారు. కుటుంబం యూనిట్గా దరఖాస్తుల పరిశీలన చేయాలన్నారు. గ్యాస్ కనెక్షన్ లేని కుటుంబానికి అట్టి విషయం నమోదు చేయాలన్నారు. లబ్ధిదారుల పరిశీలనలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా, పారదర్శకంగా ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు.చింతకాని ఎంపిడిఓ శ్రీనివాసరావు, సర్వే నిర్వహణ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మండలంలోని పాతకమలాపురం పాలకవర్గంకు సన్మానం..

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్** సింగరేణి(కారేపల్లి ఫిబ్రవరి 8)మండలం పాతకమలాపురం పాలకవర్గానికి గ్రామస్తులు, స్థానిక అధికారులు గురువారం సన్మానం చేశారు. సర్పంచ్ గుగులోత్ పద్మమంగ్యా, ఉపసర్పంచ్ సపావట్ రమేష్, తోటకూరి వెంకటేశ్వర్లుల ను గ్రామస్తులు శాలవ కప్పి సన్మానం చేశారు. రాజకీయాలకు అతీతంగా పంచాయతీని అభివృద్ధి పథకం నిలిపిన పాలక వర్గన్ని కొనియాడారు. ఈసందర్భంగా సర్పంచ్ గుగులోత్ పద్మమంగ్యా మాట్లాడుతూ ఐదేండ్ల పాలనలో సహకరించిన గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలిపారు. అందరి సహకారంతో అభివృద్ధి సాధ్యమైందన్నారు.ఈకార్యక్రమంలో పశువైద్యాధికారి డాక్టర్ ఉపేందర్, జీపీ కార్యదర్శి, సిబ్బంది, అంగన్వాడీ, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.



## జామాయిల్ తోట దగ్ధం

కల్లూరు సూర్య న్యూస్ ఫిబ్రవరి (8) :

పట్టణ పరిధిలోని పుల్లయ్య బంజరు రోడ్లో గల రామానగర్ లో రైస్ మిల్లులు ప్రక్కన ఉన్న ఏడు ఎకరాల జామాయిల్ తోట లో గురువారం ఉదయం ఒక్కసారిగా మంటలు చెలరేగాయి,

**:- వివరాలు ఇలా ఉన్నాయి :-**

తోట యజమానులు మద్దినేని రాధాకృష్ణ, శ్రీనివాసులు బొడ్డు వీరయ్య, నరసింహ మాట్లాడుతూ , 7 ఎకరాల జామాయిల్ తోటలో గుర్తుతెలియని వ్యక్తులు చేసిన పనై ఉంటదని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. దీని కారణంగా చెట్ల మొదలు భాగంలో చెట్లు దెబ్బతిన్నాయని, వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్థానికులు తెలిపిన సమాచారం తో సత్తుపల్లి ఫైర్ సెక్షన్ ఆఫీసర్ హాయ్ చంద్రశేఖర్, సిబ్బంది హుటా హుటిన ఘటనా స్థలానికి చేరుకొని మంటలను ఆర్పి వేయడంతో పెను ప్రమాదం తప్పింది.

ఈ ఘటనలో ఫైర్ సిబ్బంది, హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు, డిఓపి వెంకటేశ్వరరావు, కానిస్టేబుల్ వి రాజేంద్ర, నరేష్, నాగ రవి పాల్గొన్నారు.



## తమ్మినేని ని పరామర్శించిన అన్నవరపు



పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్ )- ఇటీవల అనారోగ్యానికి గురై హైదరాబాద్ ఏఐజి హాస్పిటల్ లో చికిత్స పొంది తిరిగి వచ్చిన తమ్మినేని వీరభద్రం ను తెల్లారిపల్లిలోని వారి స్వగృహంలో తెలంగాణ రైతు సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి అన్నవరపు సత్యనారాయణ పరామర్శించారు. ఈ క్రమంలో తమ్మినేని ఆరోగ్య యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.

## డిప్యూటీ సీఎంను కలిసిన మండలాధ్యక్షుడు గద్దల రమేష్



పాల్వంచ, సూర్య(మేజర్ న్యూస్)- పాల్వంచ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గద్దల రమేష్ హైదరాబాద్లో డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కునీ మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా గద్దల రమేష్ మాట్లాడుతూ పాల్వంచలోని పలు సమస్యల పై డిప్యూటీ సీఎంకి వివరించడం జరిగిందన్నారు త్వరలోనే డిప్యూటీ సీఎం పరిష్కారం చూపుతామని గద్దల రమేష్ కి హామీ ఇచ్చినట్లు తెలిపారు.

## సిపిఐ ఎంఎల్-మాస్ లైన్(ప్రజాపంథా)బహిరంగ సభ పోస్టర్ల అవిష్కరణ.

పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్ )- భారత దేశంలో సమసమాజ స్థాపన కోసం పనిచేస్తున్న సిపిఐ ఎంఎల్-ప్రజాపంథా.,పిసిసి సిపిఐ(ఎంఎల్),సిపిఐ (ఎంఎల్)రివల్యూషన్ ఇన్సివేటివ్. 3 విప్లవ పార్టీల విలీనం సందర్భంగా ఖమ్మంలో మార్చినెల 3 వ తేదీన జరిగే బహిరంగ సభ ను , 4,5 తేదీలలో జరిగే మహాసభ లను జయప్రదం చేయాలని పార్టీ రాష్ట్ర కమిటీ ముద్రించిన పోస్టర్ల ను పాల్వంచ పట్టణం కుంటినాగులగూడెంలో అవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో పార్టీ జిల్లా నాయకులు నూపా భాస్కర్, నిమ్మల రాంబాబు,పాల్వంచ మండల కార్యదర్శి. పూనెం రమేశ్, పట్టణ కార్యదర్శి రాయబారపు వెంకటేశ్వర్లు, పట్టణ కమిటీ సభ్యులు పి.సంజీవరావు, గోనేల రమేష్, తాటి నాగరాజు, రాం శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల వాగ్దానం - ఆరు గ్యారంటీల అమలుకు ప్రణాళికలు

- డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల



పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్ )-కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల వాగ్ధానాల్లో భాగంగా ఆరు గ్యారంటీల అమలుకు ప్రణాళికలు రూపొందించిందని డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. ఆరు గ్యారంటీల్లో ఇంటింటికి ఉచిత విద్యుత్ అమలుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టడాన్ని హర్షిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కొత్వాల నాయకత్వంలో కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు నిర్వహించారు. గురువారం పాల్వంచ కూరగాయల మార్కెట్ లోని రాజీవ్ గాంధీ విగ్రహానికి కొత్వాల పూలమాల వేసి నివాళులర్పించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫ్లెక్సీకి పాలాభిషేకం చేశారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చారు. కాంగ్రెస్ జిందాబాద్, జై కాంగ్రెస్, జై జై కాంగ్రెస్, సోనియా, రాహుల్, రేవంత్ రెడ్డి, పొంగులేటి, కొత్వాల నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ ఎన్నికల వాగ్ధానాల్లో భాగంగానే ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం రోజునే మహిళలకు ఉచిత రవాణా సావకార్యం, రూ 10 లక్షల ఆరోగ్యశ్రీ పథకానికి శ్రీకారం చుట్టారన్నారు. ఇప్పుడు ఉచిత విద్యుత్ సౌకర్యాలపై అధికారులు సర్వే చేపడుతున్నారన్నారు. త్వరలోనే గృహలక్ష్మి పథకం అమలుకు ప్రణాళికలు చేపట్టనున్నారన్నారు. పేదవారి సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అని అన్నారు. మిగిలిన పథకాలను కూడా 100 రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్డిఎం కో-ఆర్డినేటర్ బద్ది కిషోర్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, కాంగ్రెస్ నాయకులు కందుకూరి రాము, చాంద్ పాషా, భట్టు మురళి, హెచ్ మధు, భూక్యా గిరి ప్రసాద్, రేగళ్ల శ్రీను, పాబోలు నాగేశ్వరరావు, సూర్య కిరణ్, పైడిపల్లి మహేష్, శాంతి వర్ధన్, పులి సత్యనారాయణ, దారా చిరంజీవి, కోండం పుల్లయ్య, గంధం నర్సింహారావు, వజ్జల రాము, వీరు, కూరగాయల మార్కెట్ సభ్యులు సత్యనారాయణ, చంద్రశేఖర్, శివ, కృష్ణవేణి, చారి, నరేష్, తాళ్లూరి సత్యనారాయణ, వానపాకుల రాంబాబు, కట్టా సోమయ్య, రాంబాబు, కొండలరావు, నవభారత్ రాము, బాలు, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీల ఆధ్వర్యంలో తడి, పొడి చెత్త పై అవగాహన కార్యక్రమం.

పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్ )మండలపరిధిలోని రంగాపురం గ్రామపంచాయతీలో, కిన్నెరసాని గ్రామపంచాయతీలోని ప్రభుత్వ కార్యాలయాల్లో స్పెషల్ డ్రైవ్ రెండో రోజు ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. డోర్ టు డోర్ లో తడి ,పొడి చెత్త మీద గ్రామస్తులకు అవగాహన కల్పించడం జరిగింది, ఈ కార్యక్రమంలో జిపి ప్రత్యేక అధికారి కనకదుర్గ పంచాయతీ కార్యదర్శులు, మౌనిక, అనీలు పంచాయతీ సిబ్బంది అంగన్వాడీ టీచర్ ఉమా మహిళా సంఘాలు, ఆశ తదితరులు పాల్గొన్నారు.



## పుట్టినరోజు వేడుకల్లో ఎంపీపీ



అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)- మండలపరిధిలోని అనంతపురం గ్రామంలో మర్రి ప్రశాంత్ రమ్య దంపతులకుమారుడు ప్రథమ పుట్టినరోజు వేడుకల్లో ఎంపీపీ ముత్తినేని సుజాత పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పోడియం అనిల్ కుమార్, బొబ్బల నాగేష్, జనపాటి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలుగా సరస్వతి



మణుగూరు, సూర్య (మేజర్ న్యూస్)- భారతీయ జనతా పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలుగా మణుగూరు కు చెందిన చిర్రా సరస్వతి నియమితులయ్యారు. ఈ మేరకు గురువారం జిల్లా అధ్యక్షులు కేవీ రంగా కిరణ్ నుండి నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు గా రెండవసారి నియమితులైనందుకు సంతోషంగా ఉందన్నారు.

## బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా తాటిపాముల ఐలయ్య

అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)- భారతీయ జనతా పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కె.వి రంగా కిరణ్ నూతన జిల్లా కార్యవర్గంలో జిల్లా ప్రధాన కార్యదర్శిగా అశ్వాపురం మండలం మొండికుంట గ్రామానికి చెందిన తాటిపాముల ఐలయ్య కు అవకాశం కల్పిస్తూ జిల్లా కార్యాలయంలో నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తాటిపాముల ఐలయ్య మాట్లాడుతూ నాయి బ్రాహ్మణ వృత్తి చేపట్టి జీవనం కొనసాగిస్తూ గత 15 సంవత్సరాల క్రితం ఒక సాధారణ కార్యకర్తగా భారతీయ జనతా పార్టీలో చేరి రెండు పర్యాయాలు మండల అధ్యక్షుడిగా భారతీయ జనతా యువమోర్చా జిల్లా కార్యదర్శిగా పనిచేసిన తనకు జిల్లా ప్రధాన కార్యదర్శిగా అవకాశం కల్పించిన జిల్లా అధ్యక్షులు రంగా కిరణ్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా నూతన జిల్లా కార్యవర్గంలో జిల్లా అధ్యక్షులు ఎస్సీ, ఎస్టీ, బీసీ, అన్ని సామాజిక వర్గాలకు సమన్యాయం కల్పించి సహృదయంతో జిల్లా పదవి బాధ్యతలు ఇచ్చి అందరి మన్ననలు పొందాలని పేర్కొన్నారు. తన పై నమ్మకంతో ఇచ్చిన ఈ బాధ్యతను క్రమశిక్షణతో పార్టీ నియమావాలికి కట్టుబడి ఉండి జిల్లాలో అందరిని కలుపుకొని పోతూ వారి సలహాలు సూచనలు పరిగణలోకి తీసుకొని అందరికీ సహకరిస్తూ జిల్లాలో పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు అందుకున్న తాటిపాముల ఐలయ్యకు రాష్ట్ర నాయకులు మహబూబాబాద్ పార్లమెంట్ కన్వీనర్ ఐ కార్ నెంబర్ ముస్కు శ్రీనివాస రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జంపన సీతారామరాజు, పినపాక నియోజకవర్గ కన్వీనర్ పుణ్ణం బిక్షపతి, కిసాన్ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి ఏనుగుల వెంకటరెడ్డి, నియోజకవర్గ అభ్యర్థి పోడియం బాలరాజు, మండలంలో నాయకులు, కార్యకర్తలు, జిల్లాలోని నాయి బ్రాహ్మణులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేశారు.



# బిజేపి ప్రభుత్వం ఫెడరల్ విలువలను దెబ్బతీస్తోంది, రాష్ట్రాలను నిర్వీర్యం చేస్తోంది.




**-సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య**

కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్) – కేంద్ర ప్రభుత్వం భారత రాజ్యాంగ విలువలను ఖూనీ చేస్తూ, ఫెడరల్ స్ఫూర్తికి విఘాతం కలిగిస్తూ, బిజెపి యేతర రాష్ట్రాలను నిర్వీర్యం చేసే విధానాలను నిరసిస్తూ స్థానిక మంచికంటిభవన్ నుండి బస్టాండ్ సెంటర్ వరకు ఢిల్లీలో కేరళ రాష్ట్రం ప్రభుత్వం చేపట్టిన నిరసన కార్యక్రమానికి సంఘీభావంగా ప్రదర్శన నిర్వహించారు, బస్టాండ్ సెంటర్లో ఏర్పాటుచేసిన సభా నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి పార్టీ జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం దేశంలోని బిజెపి యేతర రాష్ట్రాల పట్ల నిరంకుశ వైఖరిని అవలంబిస్తోందని, రాష్ట్రాల హక్కులను లాగేసుకొని స్వయం ప్రతిపత్తిని దెబ్బతీస్తోందని, రాష్ట్రాలను పూర్తిగా నిర్వీర్యం చేస్తుందని అన్నారు. భారత రాజ్యాంగ విలువలను ఖూనీ చేస్తూ, ఫెడరల్ స్ఫూర్తికి విఘాతం కలిగిస్తూ, రాష్ట్రాలను నిర్వీర్యం చేస్తున్న కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ కేరళ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన నిరసన కార్యక్రమానికి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రాలకు రావాల్సిన పన్నుల వాటా ఇవ్వట్లేదని, గవర్నర్ ను ప్రయోగించి రాష్ట్ర పరిపాలన వ్యవస్థను దెబ్బతీస్తున్నారన్నారు. గత కొద్ది సంవత్సరాలుగా, కేంద్ర ప్రభుత్వం అనేక రంగాలలో రాష్ట్రాల అధికారాలు, విధులను అతిక్రమించే చట్టాలను రూపొందిస్తోందనీ, రాష్ట్ర శాంతిభద్రతలపై కూడా చట్టాలు చేస్తున్నారన్నారు. తమని ఎన్నికల్లో స్వాగతించని కేరళ, తమిళనాడు, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాలకు బడ్జెట్ కేటాయింపుల్లో, అనేక అంశాల్లో తీవ్ర పక్షపాతం చూపుతోందని, తీరని అన్యాయం చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర సీనియర్ నాయకులు కాసాని ఐలయ్య, సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి బి.మధు, సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఏజే.రమేష్, లిక్కి బాలరాజు, సిహెచ్.బ్రహ్మాచారి, జిల్లా కమిటీ సభ్యులు అన్నవరపు సత్యనారాయణ, రేపాకుల శ్రీనివాస్, భూక్యా రమేష్, పార్టీ కొత్తగూడెం పట్టణ నాయకులు జునుమాల నగేష్ ప్రజాసంఘాల నాయకులు డి.వీరన్న, వీరభద్రం, లక్ష్మీ, గండమళ్ళ భాస్కర్, అభిమన్యు, నాగకృష్ణ, రామ్ చరణ్, తదితరులు పాల్గొన్నారు.

## మంచికంటి వారసత్వాన్ని కొనసాగిద్దాం

**- సిపిఎం రాష్ట్ర సీనియర్ నాయకులు కాసాని ఐలయ్య**



కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్) – స్థానిక కొత్తగూడెం మంచికంటి భవన్లో నిర్వహించిన మంచికంటి రాంకిషన్ రావు 29వ వర్ధంతి కార్యక్రమంలో సిపిఎం పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు కాసాని ఐలయ్య మాట్లాడుతూ మంచికంటి రాంకిషన్ రావు నేటి తరానికి ఆదర్శమని, జైలు జీవితం, నిర్బంధాన్ని అధిగమించి భారత విప్లవోద్యమం కోసం ఆయన చేసిన కృషి విశేషమైనదని అన్నారు. రాంకిషన్‌రావు తన రాజకీయ జీవితంలో అనేకసార్లు జైళ్లపాలయ్యారు. వరంగల్ జైల్లో ఉన్నంతకాలం రేయింబవళ్లు కాళ్లు చేతులకు బేడీలు వేయబడి అతి ఇరుకైన గదిలో శిక్ష అనుభవించారనీ,1974లో అధిక ధరలకు నిరసనగా సిపిఎం ఇచ్చిన పిలుపునందుకుని నిర్వహించిన ఆందోళనకు నాయకత్వం వహించారని మరో కమ్యూనిస్టు యోధుడు చిర్రావూరి లక్ష్మీనరసయ్యతోపాటు అరెస్టు చేశారన్నారు,అంతటితో ఆగక ఆనాటి ముఖ్యమంత్రి జలగం వెంగళరావు వారిద్దరికీ బేడీలు వేయించి ఖమ్మం పురవీధుల్లో ఊరేగింపజేశారనీ, తర్వాత ఆ ఖమ్మం గడ్డపైనే చిర్రావూరి మున్సిపల్ ఛైర్మన్‌గా, రాంకిషన్‌రావు శాసనసభ్యుడిగా ఎన్నుకోబడ్డారని తెలిపారు. 1975లో ఎమర్జెన్సీలో కూడా రాంకిషన్‌రావును రాజమండ్రి, హైదరాబాద్, వరంగల్ కేంద్ర కారాగారాల్లో నిర్బంధించారనీ, మళ్లీ ఆయనకు అనారోగ్య పరిస్థితులు ఏర్పడటంతో వరంగల్ ఎంజిఎం ఆసుపత్రిలో చేర్చారనీ, ఆ స్థితిలోకూడా ఆయనను గొలుసులతో మంచానికీ, కాలుకీ కట్టేసి హింసలపాల్జేశారన్నారు. ప్రజల కోసం ఆయన చేసిన త్యాగం అజరామరం అన్నారు, ఆయన త్యాగాల వారసత్వాన్ని కొనసాగించాలని పిలుపునిచ్చారు. పార్టీ జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి బి మధు, పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏజే.రమేష్, లిక్కి బాలరాజు, కె.బ్రహ్మాచారి, జిల్లా కమిటీ సభ్యులు అన్నవరపు సత్యనారాయణ, రేపాకుల శ్రీనివాస్, భూక్యా రమేష్, పార్టీ కొత్తగూడెం పట్టణ నాయకులు జుమాల నగేష్, ప్రజా సంఘాల నాయకులు వీరన్న, వీరభద్రం, లక్ష్మీ, అభిమన్యు, నాగకృష్ణ, రామ్ చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## మొండికుంట గ్రామానికి గోటి తలంబ్రాల అందజేత



అశ్వాపురం,సూర్య (మేజర్ న్యూస్)- భద్రాద్రి సీతారామచంద్రస్వామి కళ్యాణం సందర్భంగా నవమి నాడు నిర్వహించే కళ్యాణ మహోత్సవం సందర్భంగా వాడేటువంటి గోటి తలంబ్రాలను విశ్వహిందూ పరిషత్ జిల్లా నాయకులు నాగేశ్వరరావు అశ్వాపురం రామాలయ సన్నిధిలో మొండికుంట గ్రామానికి అందజేసారు. ఈ కార్యక్రమంలో ముస్కు ధనలక్ష్మి, బద్దం కళావతి చింతోజు పద్మ ,తోవిటి ఉమ తదితరులు పాల్గొన్నారు.

## సత్యం మృత దేహానికి నివాళులర్పించిన సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్

కరకగూడెం,సూర్య (మేజర్ న్యూస్ )- మండలపరిధిలోని గొల్లగూడెం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కరకగూడెం మండల యూత్ ప్రెసిడెంట్ గుడ్ల రంజిత్ తండ్రి గుడ్ల సత్యం (60) గుండె పోటుతో మరణించారు. ఈ విషయాన్నీ తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ కరకగూడెం మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ వారి పార్థివ దేహం వద్ద నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామార్శించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఎళ్ళబోయిన సత్యం , మల్లూరి సందీప్ , ఎల్లబోయిన బుచ్చయ్య , వడ్లకోండ సాంబశివరావు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## దేశంలోని విప్లవకారులు ఏకమవ్వాలి




ములకలపల్లి,సూర్య (మేజర్ న్యూస్ )- నేడు భారతదేశంలో ఫాసిస్ట్ ప్రమాదం పెరుగుతోందని ఈ తరుణంలో విప్లవకారులంతా ఐక్యమై పోరాడాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్(ప్రజాపంథా) జిల్లా నాయకులు నూపా భాస్కర్ పిలుపునిచ్చారు. గురువారం ములకలపల్లి మండలకేంద్రంలో పోస్టర్ ఆవిష్కరణ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడుతూ గత ఆరు నెలలుగా దేశంలోని మూడు విప్లవ పార్టీలు ఐక్యత చర్చలు కొనసాగిస్తున్నాయని సిపిఐ( ఎంఎల్) ప్రజా పంథా, సీపీఐ(ఎంఎల్) ఆర్ఐ, పిసిసి, సిపిఐ( ఎంఎల్), పార్టీలు ఐక్యమవ్వాలని నిర్ణయించుకున్నామని అందులో భాగంగానే ఐక్యత మహాసభను మార్చి 3, 4, 5 తేదీలలో ఖమ్మంలో జరప నున్నామని ఆయన పేర్కొన్నారు. పార్టీ కార్యకర్తలు రెండు నెలల పాటు ప్రచారం, నిర్మాణం ,ఫండ్ సేకరణలో కృషిని కొనసాగించాలని పార్టీ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. దేశంలో ధనవంతులు పెరుగుతున్నారని, వ్యవసాయంలో మార్పులు వస్తున్నాయని, మారిన పరిస్థితులను అర్థం చేసుకొని విప్లవోద్యమ నిర్మాణానికి పూనుకోవాల్సిన విప్లవకారులు కాలం చెల్లిన పాత విధానాలని అనుసరించటం వల్ల ప్రజలకు దూరమవుతున్నారని, మూడు విప్లవ పార్టీలు మారిన పరిస్థితుల కనుగుణంగా విప్లవోద్యమ నిర్మాణానికి పూనుకుంటాయని అందుకోసమే మార్చి మూడు, నాలుగు, ఐదు తేదీలలో దేశ నిర్దిష్ట పరిస్థితులను చర్చించుకుని ఐక్యమై దేశంలో బలమైన ఉద్యమానికి పునాదులు వేయనున్నామని ఆయన తెలిపారు. దేశంలో పాలకులు అధికారాన్ని నిలబెట్టుకొనుటకు సంక్షేమ పథకాల పేరుతో ప్రజలను లిమోసగిస్తున్నారని, సంక్షేమ ఫలాలు ప్రజలకు అందే విధంగా మనం పోరాడాలని అన్నారు. పాలకులు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక, రైతు వ్యతిరేక, విద్యార్థి ,యువజన వ్యతిరేక, మహిళా వ్యతిరేక విధానాలపై ప్రజా పోరాటాలకు సిద్ధమవ్వాలని అన్నారు. దేశంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక,రైతాంగ వ్యతిరేక విధానాలు అవలంబిస్తుందని నల్ల చట్టాలను కార్మిక కోడ్ లను తీసుకువచ్చి శ్రమజీవుల హక్కులను కాలరాస్తుందన్నారు. ఈ సమ్మెను కార్మిక, కర్షక లోకం జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు కల్లూరి కిషోర్, పోతుగంటి లక్ష్మణ్,డివిజన్, మండలనాయకులు కల్లూరి పద్మ, నూపా సరోజినీ, నకిరకంటి నాగేశ్వరరావు, ఓరుగంటి శ్రీను,వెలకం కన్నారావు, తదితరులు పాల్గొన్నారు.

## బుల్లితెరపై పాఠాలు బోధించిన గిరిజన గురుకులం బాలికలు

భద్రాచలం, సూర్య (మేజర్‌న్యూస్) – సూపర్ స్టూడెంట్స్ టి-సాట్ లైవ్ ప్రోగ్రాంలో భాగంగా భద్రాచలం గిరిజన గురుకుల పాఠశాల, కళాశాలకు చెందిన బాలికలలు హైదరాబాదులో బుల్లితెరపై పాఠాలు బోధించి ఔరా అనిపించారు. 9వ తరగతి చదువుతున్న ఆర్.మౌనిక తెలుగులో శతక పద్యం పాఠం బోధించగా, ఇంటర్ ఫస్టియర్ హెచ్ సి గ్రూప్ చదువుతున్న బి.జమున ఎకనామిక్స్‌లో మనీ బ్యాంకింగ్ సిస్టం పాఠం బోధించింది. ఈ ఇరువురు బాలికల ప్రతిభను మెచ్చుకున్న తెలంగాణ రాష్ట్ర గిరిజన గురుకుల, సోషల్ వెల్ఫేర్ సొసైటీ సెక్రెటరీ కే.సీతలక్ష్మి, ఐ.ఏ.ఎస్, డిప్యూటీ సెక్రటరీ శ్రీనివాసరెడ్డి ఈ బాలికలకు ప్రశంసా పత్రంతో పాటు నగదు బహుమతి అందజేశారు. ఈ విద్యార్థులను గురువారం గిరిజన గురుకులం ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎం. దేవదాసు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల, కళాశాల టీచర్లు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# శుద్ధి కర్మాగారాన్ని త్వరగా పూర్తి చేయాలి

**– భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్**



భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్) – భద్రాచలం పట్టణంలో ప్రతి వార్డులో సేకరిస్తున్న తడి చెత్త, పొడి చెత్త వేరువేరుగా సేకరించి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డులలోనే గ్రామపంచాయతీ సిబ్బంది వేసే విధంగా సంబంధిత గ్రామపంచాయతీ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి గ్రామ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ ప్రతి క్ జైన్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. గురువారం భద్రాచలంలోని గోదావరి కరకట్ట, మరియు ఐటీడీఏ వెనుక గల మానుభూతుల చెరువు దగ్గర కొత్తగా నిర్మాణం చేపడుతున్న తడి చెత్త, పొడి చెత్త వేరు చేసే శుద్ధి కర్మాగారాన్ని ఆయన పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ ప్రపంచంలోనే పేరు గాంచిన శ్రీ సీతారామచంద్ర స్వామి కొలువై ఉన్న భద్రాచలానికి, ఇతర రాష్ట్రాల నుండే కాకుండా వివిధ జిల్లాల నుండి ప్రతిరోజు భక్తులు అధిక సంఖ్యలో వస్తుంటారని, అటువంటి దేవస్థానం ఉన్న మన భద్రాచలం ఎప్పుడు పరిశు భ్రంగా ఉండే విధంగా చూడవలసిన బాధ్యత సంబంధిత గ్రామపంచాయతీ సిబ్బందిపై ఉన్నందున, ఎప్పటికప్పుడు చెత్తని సేకరించి ఎక్కడపడితే అక్కడ పడేయకుండా ప్రత్యేకించి కేటాయించిన డంపింగ్ యార్డులోనే వేసే విధంగా చూడాలని, అలాగే తడి చెత్త, పొడి చెత్తను వేరుగా చేసి సేంద్రియ ఎరువు తయారు చేయడానికి ప్రత్యేకంగా నిర్మాణం చేపడుతున్న శుద్ధి కర్మాగారాన్ని త్వరగా పూర్తి అయ్యే విధంగా సంబంధిత గ్రామపంచాయతీ అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని ఆయన అన్నారు. గ్రామపంచాయతీ అధికారులు ప్రతిరోజు గ్రామపంచాయతీ సిబ్బంది ఉదయం వార్డులలో తిరిగి చెత్తని ఏ విధంగా సేకరిస్తున్నది, సంబంధిత ఈవో, జూనియర్ పంచాయతీ సెక్రెటరీ, ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలని, ఏ మాత్రం నిర్లక్ష్యం వహించిన చెత్త అత్యధిక శాతం పేరుకుపోయే అవకాశం ఉండి దోమలు ప్రబలి అంటువ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున భద్రాచలం పట్టణంలోని మరియు వార్డులలోని డ్రైనేజీలలోని పూడికను ఎప్పటికప్పుడు తొలగిస్తూ ఉండాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం గ్రామపంచాయతీ ఈవో శ్రీనివాసరావు, జూనియర్ పంచాయతీ సెక్రెటరీ శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన బొగ్గు ఉత్పత్తి చేస్తూ లక్ష్యాలను అధిగమించాలి

**– మల్టీ డిపార్ట్మెంట్ టీం సభ్యుల సమావేశంలో జిఎం షాలెంరాజు**




కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) – బొగ్గు వినియోగత పెరిగినందు వలన నాణ్యతతో కూడిన బొగ్గు ఉత్పత్తిని చేసి వినియోగదారులకు నాణ్యమైన బొగ్గును రవాణా చేసి సంస్థ నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను రక్షణతో అధిగమించి సంస్థ అభివృద్ధికి తోడ్పడాలని కొత్తగూడెం ఏరియా జిఎం షాలేంరాజు అన్నారు. గురువారం సింగరేణి సంస్థ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాం ఆదేశానుసారం జిఎం దిశా నిర్దేశాలతో జికెఓసి, ఏరియా స్టోర్స్ ఉద్యోగులకు మల్టీ డిపార్ట్మెంట్ టీం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్తగూడెం ఏరియా జిఎం షాలేంరాజు మాట్లాడుతూ ఈ నెల 5వ తేదీ నుండి 10వ తేదీ వరకు మల్టీ డిపార్ట్మెంట్ టీం సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఉత్పత్తి లక్ష్యాలను రక్షణతో అధిగమించి సంస్థ అభివృద్ధికి తోడ్పడాలని సంస్థ, గని బాధ్యతలను వివరించే ఇటువంటి సమావేశం ఏర్పాటు చేయడం ద్వారా సంస్థ యొక్క స్థితిగతులను తెలుసుకొనుటకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ప్రతిఒక్కరూ అంకితభావంతో సమిష్టి కృషితోనే ఇది సాధ్యమని, నాణ్యత గల బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకతలను పెంచుదామన్నారు. సింగరేణి సంస్థ ఉత్పత్తి, ఉత్పాదకత, మిషనరీ పనితనం, ఉత్పత్తి వ్యయం మరియు ఉద్యోగుల సంక్షేమ కొరకు సింగరేణి సంస్థ తీసుకుంటున్న సంక్షేమ కార్యక్రమాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా హాజరైన ఉద్యోగులందరికీ వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం జీవీ.కోటిరెడ్డి, ఎజిఎం (ఈ అండ్ ఎం) వి.దుర్గాప్రసాద్, ఎజిఎం (ఫైనాన్స్) కే.హనాసుమలత, డిజిఎం(ఐఈడి) ఎన్.యోహాన్, పర్సనల్ మేనేజర్ బి.శివకేశవరావు, జీకేఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎం.శ్రీరమేష్, ప్రాజెక్ట్ ఇంజనీర్ ఏ.శ్రీధర్, ఏరియా స్టోర్స్ ఇంచార్జ్ కే.వి.ఆర్ ప్రకాష్‌రావు, మేనేజర్ ఎస్.శ్రీరామచంద్ర మురళి, రక్షణ అధికారి ఎస్.శ్రీనివాస్, ఇతర ఉద్యోగులు, సూపర్వైజర్లు, అధికారులు, యూనియన్ ప్రతినిధులు పాల్గొన్నారు



# సమ్మె నోటీసులను అందజేసిన కార్మిక సంఘాలు.



ఇల్లందు టౌన్,సూర్య(మేజర్ న్యూస్) – కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతాంగ,ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఫిబ్రవరి 16న కార్మిక సంఘాలు సంఘాలు తలపెట్టిన సమ్మె నోటీసులను గురువారం ఇల్లెందులో శ్రీదేవి కోల్ ట్రాన్స్పోర్ట్, జిసిసి,మున్సిపల్ కార్యాలయంలో కార్మిక సంఘాల నాయకులు ఫిబ్రవరి 16న జరుగుదేశవ్యాప్త సమ్మె నోటీసులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా నాయకులు దేవరకొండ శంకర్, బంధం నాగయ్య, సిఐటియు మండల కన్వీనర్ తాళ్లూరి కృష్ణ,ఐఎఫ్టియు జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు తోడేటి నాగేశ్వరరావు, కొక్కు సారంగపాణి, ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి ఎస్కే. యాకుబ్ షావలి,జిల్లా నాయకులు పాయం వెంకన్న,టిఆర్ఎస్ కెవి నాయకులు పరుచూరి వెంకటేశ్వరరావు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



# పరిశ్రమల ప్రైవేటీకరణను ఉపసంహరించుకోవాలి




**–ఐఎఫ్ టియూ**

మణుగూరు,సూర్య (మేజర్‌న్యూస్)–ఐఎఫ్‌టియూజాతీయ కమిటీ పిలుపు మేరకు పరిశ్రమల ప్రైవేటీకరణనుఉపసంహరించుకోవాలని ఐఎఫ్‌టియూ నాయకులు డిమాండ్ చేసారు. 4 లేబర్ కోడ్‌లను రద్దుచేయాలని,నెలకు రూ 26వేల కనీస వేతనం అమలుచేయాలని,మోడి ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ హైదరాబాదులో జరిగిన ప్రదర్శన,సభ అనంతరం డి వై.సిఎల్‌సిశ్రీనివాసులుకు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈకార్యక్రమంలో ఐఎఫ్‌టియూ జాతీయ అధ్యక్షులు ఎస్ .వెంకటేశ్వరరావు,రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఏ .కృష్ణ, ఎం .శ్రీనివాసు,ఉపాధ్యక్షులు జే.సీతారామయ్య, జిఅనురాధ,కే విశ్వనాథ్, సహాయ కార్యదర్శులు ఎండ.రాసుద్దిన్, ఎస్.శ్రీధర్, పి.శివబాబు,కోశాధికారి పివరదయ్య, నాయకులు ఎల్ .విశ్వనాథం,సాయిలు,మేకల రామన్న తదితరులు పాల్గొన్నారు.

## ఎఎస్ఐ శ్రీనివాసరావు గుండెపోటుతో మృతి

**– నివాళులర్పించిన ఎస్ఐ సాయి కిషోర్ రెడ్డి..**



దమ్మపేట, సూర్య (మేజర్‌న్యూస్) – దమ్మపేటలో ఏఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న శ్రీరాముల శ్రీనివాసరావు గురువారం ఉదయం గుండెపోటుతో మృతి చెందారు. ఈ క్రమంలోనే శ్రీనివాసరావు హఠాత్ మరణానికి స్టేషన్ పరిధిలోని ఎస్సై సాయి కిషోర్ రెడ్డి, తోటి పోలీసు బృందం శ్రీనివాసరావు మృతదేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. గురువారం ఉదయం విధులు నిర్వహించడానికి పోలీస్‌స్టేషన్‌కు వచ్చిన ఆయన తీవ్ర చాతి నొప్పితో బాధపడుతుండగా ఆసుపత్రికి తీసుకు వెళ్ళగా అప్పటికే తుదిశ్వాస విడిచినట్లు వైద్యులు తెలిపారు. అనంతరం ఆయన భౌతిక కాయాన్ని మృతుడు శ్రీనివాసరావు స్వస్థలమైన మధిరకు తరలించి అంత్యక్రియలు నిర్వహిస్తున్నట్లు స్థానిక ఎస్సై సాయి కిషోర్ రెడ్డి తెలిపారు.

# కోడిపందాలు స్థావరాలపై పోలీసుల మెరుపు దాడి..

దమ్మపేట, సూర్య (మేజర్‌న్యూస్) – కోడిపందాలు నిర్వహిస్తున్న స్థావరాలపై గురువారం స్థానిక ఎస్సై సాయికిషోర్‌రెడ్డి, సిబ్బంది దాడి నిర్వహించి కోడిపందాలు ఆడుతున్న పందెం రాయుళ్లను అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక ఎస్సై సాయికిషోర్‌రెడ్డి తెలుపుతూ మండలపరిధిలోని గోపాలపురం గ్రామంలో కోడిపందాలు ఆడుతున్నారన్న నమ్మదగిన సమాచారంతో సంఘటన స్థలానికి చేరుకొని కోడిపందాలు నిర్వహిస్తున్న నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని, రెండు కోడిపుంజులను, 2,850 రూపాయల నగదును స్వాధీనపరచుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ దిశలోనే కోడిపందాలు నిర్వహిస్తున్న నలుగురిపై కేసును నమోదు చేసినట్లు తెలిపారు.



# కార్మికుల హక్కుల సాధన ధ్యేయంగా పని చేయాలి

**-త్వరలోనే అందరికి ఆమోదయోగ్యంగా పూర్తి స్థాయి కమిటీల నియామకం .**
**-ఇచ్చిన హామీలను తప్పకుండా అమలు చేస్తాం**
**- ఐ ఎన్ టి యు సి సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్.**
**విజయవంతమైన కొత్తగూడెం రీజియన్ జనరల్ బాడీ సమావేశం .**







కొత్తగూడెం సింగరేణి ,సూర్య (మేజర్ న్యూస్) కార్మికుల హక్కుల సాధన ధ్యేయంగా పని చేయాలని
ఐ ఎన్ టి యు సి సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ పేర్కొన్నారు. గురువారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం కేంద్రంలోని ఐ ఎన్ టి యు సీ కార్యాలయంలో మాజీ జనరల్ సెక్రెటరీ త్యాగరాజన్ ఆధ్వర్యంలో కొత్తగూడెం రీజియన్ జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఐఎన్టీయూసీ సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా జన ప్రసాద్ మాట్లాడుతూ..10 ఏళ్లుగా కేంద్ర రాష్ట్రలలో కాంగ్రెస్ పార్టీ అధికారం లో లేకపోయినా యూనియన్ జెండా మోసి సింగరేణి వ్యాప్తంగా దాదాపు 14 వేల ఓట్లు వేపించి 6 ఏరియా లలో గెలుపు కోసం కృషి చేసిన ప్రతి కార్యకర్త, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఐ ఎన్ టి యు సి గెలిచిన నాలుగు ఏరియా ల లో ముఖ్య భూమిక పోషించిన రాష్ట్ర మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి హృదయ పూర్వక ధన్యవాదములు తెలిపారు. సింగరేణి ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారెంటీలను తప్పకుండా అమలు కోసం అటు రాష్ట్ర ప్రభుత్వం పై ఇటు యాజమాన్యం తో పోరాడలంటే యూనియన్ లో అదరం ఐక్యమత్యం తో ఉండటం ఎంతో అవసరమన్నారు. బుధవారం హైదరబాద్ లో జరిగిన సమావేశంలో ముఖ్యమంత్రి ఐ ఎన్ టి యు విజ్ఞప్తి మేరకు 35 నుండి 40 వయోపరిమితి పెంపు , సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మాణం పై ఒక ప్రకటన చేశారని తెలిపారు. నూతన బొగ్గు గనుల ప్రారంభం , సొంత ఇంటి కల సహకారం , పేర్క్ మీద ఇన్ కమ్ టాక్స్ రద్దు లాంటివి అమలు కోసం ప్రభుత్వ సహకారం తప్పనిసరి ఉంటుందంద న్నారు. కొత్తగా నియమించిన కమిటీలు రాష్ట్ర మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సంజీవ రెడ్డి ల ఆదేశానుసారం వేశాం అని . ఎవరు కూడా నిరాశ చెందాల్సిన అవసరం లేదని అందరకీ సముచిత స్థానం ఉంటుందని గుర్తు చేశారు. కొత్తగూడెం , ఇల్లందు , మణుగూరు , కార్పొరేట్ నాలుగు ఏరియాల నుండి దాదాపు 400 వందల మంది కార్మికులు హాజరయ్యారు. ఈ కార్యక్రమం లో సెంట్రల్ సీనియర్ నాయకులు ధర్మపురి , కాంపెల్లి సమ్మయ్య , శంకర్ నాయక్ , వికాస్ కుమార్ యాదవ్ , ఆల్బర్ట్ , నూతన వైస్ ప్రెసిడెంట్లు కొత్తగూడెం వైస్ ప్రెసిడెంట్ రజాక్ , కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ పితాంబరం , ఇల్లందు వైస్ ప్రెసిడెంట్ జే వెంకటేశం , మణుగూరు వైస్ ప్రెసిడెంట్ కృష్ణం రాజు , నామ శ్రీనివాస్ రెడ్డి , బట్టి వెంకటేశ్వర్ రావు , రామ రావ్ ,సోమరాజు , గోచికొండ సత్యనారాయణ , జాన్ , అభిషేక్ , మెహబూబ్ , కరుణాకర్ , జే రాజేశ్వర్ రావ్ , అశోక్ , బిక్షపతి , గోపి కుమార్ , సైమన్ , విశ్వేశ్వర్ రావ్ , రాజయ్య , చెన్నకేశవ , కుమార్ , సర్దార్ పాషా , గౌజ్ , క్రాంతి , బాలాజీ ఉమరెడ్డి , తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## ఉపాధ్యాయుడు పై కరస్పాండెంట్ కి వినతి పత్రం అందజేసిన అఖిలపక్ష విద్యార్థి సంఘాలు.




ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)– ఇల్లందు స్థానిక సింగరేణి పాఠశాల లో గత నెల 23న జరిగిన సంఘటన నిమిత్తం ఘటనకు కారణమైన కీచక ఉపాధ్యాయుని పై చర్యలు తీసుకోవాలని కొత్తగూడెం ఎడ్యుకేషనల్ జీఎం కార్యాలయంలో గురువారం సింగరేణి పాఠశాలల కరస్పాండెంట్ నికోలాస్ ను కలిసి ఉపాధ్యాయుని విధుల నుంచి తొలగించాలని కోరుతూ ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్.కె ఫాహీం, ఎస్ ఎఫ్ ఐ జిల్లా ఉపాధ్యక్షుడు అభిమన్యు, పిడిఎస్యు జిల్లా కార్యదర్శి మంజుల, వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘ నాయకులు జరిగిన ఘటనకు గల కారణాలు స్కూల్లో ఉన్న పరిస్థితుల గురించి స్కూల్లో విద్యార్థుల పట్ల ఉపాధ్యాయుడు ప్రవర్తించిన తీరి గురించి పూర్తిస్థాయిలో వివరించారు. ట్రాన్స్ఫర్ నిమిత్తం గోలేటి కి పంపించడం సరికాదని వెంటనే విధుల నుంచి తొలగించాలని విద్యార్థి సంఘ నాయకులు డిమాండ్ చేశారు. కరస్పాండెంట్ నికోలస్ స్పందిస్తూ వారం రోజుల్లో నిజా నిజాలు తెలుసుకొని అతనిపై ఎంక్వయిరీ నిర్వహించి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని వారు విద్యార్థి సంఘాలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ హరీష్, పిడిఎస్యు జిల్లా అధ్యక్షుడు సాంబ,ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి రామకృష్ణ, పిడిఎస్యు జిల్లా కోశాధికారి గణేష్ పాల్గొన్నారు.

# మెడికల్ సూపరింటెండెంట్ హైదరాబాద్ కార్యాలయానికి సరెండర్

**–జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక**

కొత్తగూడెం కలెక్టరేట్,సూర్య (మేజర్ న్యూస్) – కొత్తగూడెం ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్. బి. కుమారస్వామిని ప్రిన్సిపల్ సెక్రటరీ, హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్, హైదరాబాద్ కార్యాలయానికి సరెండర్ చేసినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. డేటా ఎంట్రీ ఆపరేటర్ల నియామకంలో విధులపట్ల నిర్లక్ష్యంతో పాటు కీలకమైన విచారణ కోసం న్యూఢిల్లీలోని షెడ్యూల్డ్ తెగల జాతీయ కమిషన్ ముందు వ్యక్తిగతంగా హాజరు కావాలని ముందస్తు సూచనలు ఇచ్చినప్పటికీ గైర్హాజరవడం జరిగిందని చెప్పారు. కార్యస్థానంలో అందుబాటులో ఉండకపోవడం వల్ల వైద్య సేవలు పర్యవేక్షణలో నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి పనితీరుపై జిల్లా కలెక్టర్ ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశాలకు హాజరు కాకపోవడం అనేక నిర్లక్ష్యాల వల్ల ప్రజల ఇబ్బందులను గమనించి అతనిని సరెండర్ చేసినట్లు చెప్పారు. జిల్లాలో డాక్టర్. బి కుమారస్వామి సేవలు ఇకపై అవసరం లేదని భావించి పరిపాలనా ప్రయోజనాల దృష్ట్యా అతను విధుల పట్ల నిర్లక్ష్య వైఖరి తదితర అంశాల కారణాల వల్ల అతనిపై అవసరమైన క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని సిఫారసు కూడా చేసినట్లు కలెక్టర్ స్పష్టం చేశారు.



## గృహ జ్యోతి లబ్ధిదారుల ఎంపిక

కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)– నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్ పరిధిలోని విద్యుత్ వినియోగదారులు గృహజ్యోతి పథకం కోసం ప్రజా పాలనా కార్యక్రమంలో అందచేసిన సమాచార ధ్రువీకరణ కార్యక్రమం విద్యుత్ సిబ్బంది ద్వారా జరుగుతున్నదని విద్యుత్ శాఖ ఎస్ ఈ రమేష్ తెలిపారు. విచారణకు వచ్చే సిబ్బందికి ప్రజా పాలన దరఖాస్తు రసీదు , ఆహార భద్రత కార్డు (రేషన్ కార్డు ) నెంబర్, ఆధార్ కార్డు నెంబర్ చూపాల్సి ఉంటుందని విద్యుత్ వినియోగదారులు అందుబాటులో ఉంచాలని చెప్పారు. ఒకవేళ ఏదైనా కారణం వల్ల సిబ్బంది వచ్చినపుడు మీరు అందుబాటులో లేనట్లయితే పైన తెలిపిన వివరాలను మీ దగ్గరలో గల విద్యుత్ సహాయ ఇంజనీర్ కార్యాలయంలో , లేదా విద్యుత్ సహాయ గణక అధికారి కార్యాలయంలో వివరాలను అందచేయాలని ఆయన సూచించారు.

## ప్రజా పంథ జాతీయ మహాసభలను జయప్రదం చేయండి..

**– జిల్లా కార్యదర్శి అమర్లపూడి రాము..**



దమ్మపేట, సూర్య (మేజర్న్యూస్) – మార్చి 3,4,5, తేదీలలో ఖమ్మంలో జరిగే ప్రజాపంథ మాస్ లైన్ ప్రదర్శన, బహిరంగ సభను జయప్రదం చేయాలని జిల్లా కార్యదర్శి, కార్యవర్గ సభ్యులు అమర్లపూడి రాము గురువారం పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మండలపరిధిలోని లింగాలపల్లి గ్రామంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో బహిరంగ సభ గోడపత్రికను ఆవిష్కరణ నిర్వహించారు. మార్చి నెలలో వేలాది మంది ప్రజలతో జరిగే కార్యక్రమన్ని విజయవంతం చేయాలని కోరేరు.

## వేసవి సమీపిస్తున్న దృశ్యా తాగునీటికీ ఇబ్బంది లేకుండా చర్యలు

**– తహసీల్దార్ వీరభద్రప్రసాద్, ఎంపీవో వెంకటేశ్వరరావు**

పినపాక, సూర్య (మేజర్న్యూస్) – వేసవి సమీపిస్తున్న దృష్ట్యా తాగునీటికి ప్రజలకు ఇబ్బంది లేకుండా ముందుగానే చర్యలు చేపడుతున్నట్లుగా జానంపేట పంచాయతీ స్పెషల్ ఆఫీసర్, పినపాక తాసిల్దార్ వీరభద్ర ప్రసాద్ తెలియజేశారు. పినపాక ఎంపీఓ వెంకటేశ్వరరావు తో కలిసి గురువారం జానంపేటలో లీకేజీ పైప్ లైన్ పనులను పరిశీలించారు. స్వయంగా వారిరువురు దగ్గరుండి ప్రజలకు తాగునీరు ఇబ్బంది ఉన్న చోట ముందస్తుగానే చర్యలు చేపడుతున్నారు. పైప్ లైన్ లీకేజీ లేకుండా చర్యలు తీసుకుంటున్నారు. గతంలో తాగు నీటి పైపులు లీకేజీ కావడంతో బురద, మట్టి కలవడంతో గతంలో ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని అది గమనించిన ప్రస్తుతం వచ్చిన ఎంపీఓ తానే స్వయంగా రంగంలోకి దిగి పనులు చేపిస్తున్నారు . గతంలో డయేరియా, ఇతర వ్యాధుల బారిన పడ్డామని స్థానికులు ఎంపీఓ కు తమ బాదలు తెలియజేశారు. సమస్యలు ఉంటే నేరుగా తనకు తెలియజేస్తే తన పరిధిలో సమస్యలు పరిష్కరిస్తామని ఎంపీఓ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట స్థానిక సెక్రటరీ నాగిని, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



## సాగర్ జలాలతో చెరువులు కుంటలు నింపాలి

-ఆరుతడి పంటలకు సాగునీరు అందించాలి

తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు.




వైరాసూర్యమేజర్ న్యూస్: ఖమ్మం జిల్లాలో సాగర్ ఆయకట్టు పరిధిలో పంటలకు సాగునీరు అందించాలి అని చెరువులు కుంటలు నింపాలి అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేశారు. గురువారం వైరా బోడేపూడి వెంకటేశ్వరరావు భవన్ లో జరిగిన సమావేశంలో రాంబాబు మాట్లాడుతూ పాలేరు పాత కాల్వ క్రింద 7 వేల ఎకరాల్లో వరి పంట తోపాటు జిల్లా లో సాగర్ ఆయకట్టు పరిధిలో మొక్కజొన్న మిర్చి, చెరకు పంటలకు సాగునీరు అందించాలి అని కోరారు, కొన్ని మండలాల్లో వాగులు, వంకలు చెక్ డ్యాం,ఏరు లలో కూడా నీరు లేక పశువులు కూడా నీరు అందుబాటులో లేదని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సాగర్ జలాలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు ఈ సమావేశంలో తోట నాగేశ్వరరావు, బాణాల శ్రీనివాసరావు,కిలారు శ్రీనివాసరావు, మేడా శరబంధి, తూము సుధాకర్, సామినేని బాబు,అనుమోలు రామారావు, బాజ్జోజ్ రమణ తదితరులు పాల్గొన్నారు.

## రేపు సిపిఐ జిల్లా కౌన్సిల్



ఖమ్మం సూర్య ప్రతినిధి : భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఖమ్మంజిల్లా సమితి సమావేశం ఈనెల 10న శనివారం ఉదయం 10 గంటలకు ఖమ్మం సిపిఐ కార్యాలయంలో ప్రారంభమవుతుందని సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ తెలిపారు. సమకాలిన రాజకీయాలు, పార్టీ కార్యాచరణ, ప్రజా సంఘాల నిర్మాణం తదితర అంశాలను కౌన్సిల్ సమావేశంలో చర్చించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, సీనియర్ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు, జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు తదితరులు పాల్గొంటారన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న మాజీ సర్పంచ్ సీతారాములు

పరామర్శించిన భాగం, పోటు పరామర్శ

సర్పంచ్ ఎన్నికల్లో సిపిఐ ఎక్కువ గ్రామాలను కైవసం చేసుకోవాలి



నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్ : మండల పరిధిలోని భైరవునిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ కనకబండి సీతారాములుని సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు , సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ గురువారం పరామర్శించారు. ఇటీవల హైదరాబాదులో కాలుకు కు సర్జరీ చేయించుకుని తన ఇట్టి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా.. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు . అనంతరం గ్రామ శాఖ సభ్యులతో.......గత సంవత్సరం అసెంబ్లీ ఎన్నికలలో సిపిఐ సత్తా ఏంటో చూపించిన శ్రేణులను అభినందించారు. అదే ఉత్సాహంతో రాబోవు గ్రామ పంచాయతీ ఎన్నికల కు సిద్ధం గా ఉండి ఎక్కువ సర్పంచులు గెలుచుకునేలా పోరాడాలని గ్రామ శాఖలకు పిలుపునిచ్చారు.సిపిఐ కి పెట్టని కోటలా ఉన్న భైరవునిపల్లి పంచాయతీని మరోసారి కైవసం చేసుకుని హ్యాట్రిక్ విజయం సాధించాలన్నారు.ఈ విజయాలకు భైరవునిపల్లి సిపిఐ పార్టీ చూపిస్తున్న నిబద్ధతతోనే సాధ్యమవుతుందని , అందుకే మండలంలో ఆదర్శం గా ఉంది అని కొనియాడారు.తర్వలో పార్టీ సభ్యత్వం నమోదు చేసి పార్టీని బలోపేతం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి కర్నాటి భాను ప్రసాద్,ఎఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి మల్లెబోయిన ఉపేందర్, గ్రామ శాఖ కార్యదర్శి పోలంపల్లి నారాయణ, గ్రామ నాయకులు బాలిన నారాయణ,పెద్దపాక అర్జున్,బాలిన కృష్ణంరాజు, కుంచం బిక్షం,ఆలేటి మహేష్,బాలెబోయిన వెంకన్న,మాతంగి అన్వేష్ గ్రామ శాఖ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సుబ్బారావు లాంటి వ్యక్తులు సమాజంలో చాలా అరుదు





ఆయన ఎంతో గొప్ప వ్యక్తి

బతికినంత కాలం విలువలతో జీవించారు

ఆయన నిర్దేశకత్వంలో ఎంతో మంది పీహెచ్ డి చేశారు

వారి పవిత్రాత్మకు శాంతి కలగాలి

తొట్టెంపూడి వెంకట సుబ్బారావు సంస్మరణ సభలో ఎంపీ నామ నాగేశ్వరరావు నివాళి

ఖమ్మం సూర్య ప్రతినిధి : పుట్టిన వారు గిట్టక తప్పదు కానీ తన మామ తొట్టెంపూడి వెంకట సుబ్బారావు బతికినంత కాలం ఎంతో విలువలతో జీవించిన గొప్ప వ్యక్తి అని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు కొనియాడారు. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన సుబ్బారావు సంస్మరణ సభ గురువారం హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని ఓ హోటల్ కాన్ఫరెన్స్ హాలులో జరగగా ఎంపీ నామ నాగేశ్వరరావు పాల్గొని, సుబ్బారావు చిత్ర పటానికి పూల మాల వేసి, శ్రద్ధాంజలి ఘటించి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా నామ నాగేశ్వరరావు మాట్లాడుతూ సుబ్బారావు అందించిన సేవలను, ఆయన గొప్ప వ్యక్తిత్వాన్ని వివరించారు. నా మామ అని కాదు గానీ సుబ్బారావు చాలా గొప్ప వ్యక్తి.. బతికినంత కాలం విలువలతోనే జీవించారు.. ఇటువంటి వ్యక్తులు ప్రస్తుత సమాజంలో చాలా అరుదుగా కనిపిస్తారని నామ నాగేశ్వరరావు చెప్పారు. తన జీవితంలో ఎంతో మందిని చూశాను.. కానీ సుబ్బారావు గారు లాంటి వ్యక్తిత్వం.. మనస్తత్వం ఉన్న వారిని చూడడం చాలా అరుదుగానే భావిస్తున్నానని అన్నారు. ఏమీ ఆశించే మనిషికాదు.. లండన్ లో చదువుకుని ఇక్కడి కి వచ్చి ప్రొఫెసర్ అయిన తర్వాత ఆయన ఎంతో మంది పీ హెచ్ డీ విద్యార్థులను తయారు చేశారని పేర్కొన్నారు. ఇప్పుడు వారంతా సుబ్బారావు లేరని తెలిసి ఎంతో బాధ పడుతున్నారని అన్నారు. తమది పెద్ద కుటుంబమని, ఆయన దగ్గరుండి ఎంతో ప్రేమతో అందర్నీ చూసుకునే వారని గత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. చికిత్స సందర్భంలో మధ్యలో రికవరీ అయి వస్తారని అనుకున్నానని, కానీ ఈరోజు మన మధ్యలో లేరని నామ నాగేశ్వరరావు గారు పేర్కొన్నారు.వారి పవిత్రాత్మకు శాంతి కలగాలని దైవాన్ని ప్రార్థి%శ%చారు. ఈ కార్యక్రమంలో పలువురు రాజకీయ, అధికార, అనధికార ప్రముఖులు తో పాటు నల్లమల వెంకటేశ్వరరావు , తాళ్లూరి జీవన్, కోనేరు చిన్ని , కనకమేడల సత్యనారాయణ , బాణాల వెంకటేశ్వరరావు ,చిత్తారు సింహాద్రి యాదవ్ , మోరంపూడి ప్రసాద్ , వాకదాని కోటేశ్వరరావు , చీకటి రాంబాబు , రేగళ్ల కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొని, సుబ్బారావు మృతికి సంతాపం తెలిపి, నివాళర్పించారు.

## రుణమాఫీపై దృష్టి సారించండి

సాగర్ నీటితో చెరువులు, కుంటలు నింపండి

కౌన్సిల్ సమావేశంలో రైతు సంఘం కార్యదర్శి గోవిందరావు




ఖమ్మం సూర్య ప్రతినిధి: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రెండు లక్షల రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చిందని బడ్జెట్ సమావేశాల్లో రైతాంగ రుణమాఫీకి సంబంధించి కార్యాచరణ ప్రకటించాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి కొండపర్తి గోవిందరావు కోరారు. యావత్ తెలంగాణ రాష్ట్ర రైతాంగం రుణమాఫీ కోసం ఎదురు చూస్తుందని ఆయన తెలిపారు. -తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా సమితి సమావేశం గురువారం స్థానిక సిపిఐ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో గోవిందరావు మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం రుణమాఫీపై ఎన్నో ఆశలు చూపి రైతులను వంచించిందని అందుకు ఫలితం అనుభవించిందన్నారు. ఈ ఏడాది వర్షాభావ పరిస్థితులు, తెగుళ్ల కారణంగా ఆదిగుబడులు సరిగ్గా రాక రైతాంగం నష్టపోయారని గోవిందరావు తెలిపారు. గతేడాది తెచ్చిన అప్పులు తీర్చే మార్గం కనిపించ లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పై ఎన్నో ఆశలు పెంచుకున్నారని ఖచ్చితంగా రుణమాఫీ జరుగుతుందని ఆశిస్తున్నారని ఎన్నికల -ముందు ఇచ్చిన హామీల్లో భాగంగా రుణమాఫీ చేసి రైతాంగాన్ని ఆదుకోవాలన్నారు. సాగర్ ఎడమ కాలువ ద్వారా ఖమ్మంజిల్లాలోని చెరువులు, కుంటలను నింపాలని రైతు సంఘం డిమాండ్ చేస్తుందన్నారు. మీడియం ప్రాజెక్టులతో పాటు సాగర్ -పరిధిలోని చెరువులు, కుంటలను నింపితే భూగర్భ జల నీటి మట్టం పెరిగి నీటి ఎద్దడిని నివారించ వచ్చునన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ బడ్జెట్లో రుణమాఫీతో పాటు రైతుల బీమా పైన ప్రకటన చేయాలని ఇందుకు సంబంధించి నిధులు కేటాయించాలని గోవిందరావు డిమాండ్ చేశారు. సంఘ విస్తరణ, సభ్యత్వం తదితర విషయాలపై కౌన్సిల్లో చర్చించారు. ఈ -సమావేశంలో రైతు సంఘం నాయకులు మిడికంటి వెంకటరెడ్డి, పుచ్చకాయల సుధాకర్, తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, బాగం ప్రసాద్, "తాతా వెంకటేశ్వర్లు, సిరిపురం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుడు కుటుంబానికి రూ.10,016 అందజేత



నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్ :మండలం లోని అమ్మగూడెం గ్రామానికి చెందిన దివ్యాంగుడు పసుపులేటి రామారావు ఇటీవల మృతి చెందాడు. కాగా స్థానిక గ్రామ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం దశ,దిన కర్మ కు రూ.10,016 ను కుటుంబ సభ్యులకు నగదు ను అందించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ డివిజన్ నాయకులు నెల్లూరి భద్రయ్య, వెన్నపూసల సీతారాములు, అడపాల రామారావు, సత్యం,కృష్ణమూర్తి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ చారిత్రక ఘటనల్లో భాగస్వామ్యం కావడం నా అదృష్టం..!

**ఇదంతా కేసీఆర్ వల్లే సాధ్యమైంది**

**మరో అవకాశం ఇస్తే మళ్లీ.. మీ ముందుకు**

**రాజ్యసభ లో ఎంపీ వద్దిరాజు వీడ్కోలు ఉపన్యాసం**




**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్) :** రాజ్యసభ సభ్యుడిగా తన పదవీ కాలంలో.. చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోయే పలు ఘటనల్లో భాగస్వామ్యం కావడం తన అదృష్టమని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర అన్నారు. ఇలాంటి అదృష్టం కల్పించిన తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కు ఆజన్మాంతం రుణపడి ఉంటానని చెప్పారు. గురువారం రాజ్యసభ లో పదవీకాలం పూర్తయ్యే సభ్యులకు సభ వీడ్కోలు పలికింది. రిటైరయ్యే సభ్యులందరికీ.. చైర్మన్ జగదీప్ ధన్ ఖడ్ మాట్లాడే అవకాశం కల్పించారు. ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ముగింపు ఉపన్యాసం ఇచ్చారు. తమ పార్టీ అధినేత కేసీఆర్ కు ధన్యవాదాలు తెలుపుతూ తన ఉపన్యాసాన్ని మొదలు పెట్టిన రవిచంద్ర.. పదవీకాలంలో సహకరించిన అప్పటి, ప్రస్తుత రాజ్యసభ చైర్మన్లు వెంకయ్య నాయుడు, జగదీప్ ధన్ ఖడ్, పార్లమెంటరి పార్టీ నేత కే. కేశవరావు, పెట్రోలియం సహజవాయువు పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ రమేష్ బిధూరి తదితరులకు రవిచంద్ర కృతజ్ఞతలు చెప్పారు. సభలో ఆయన మాట్లాడుతూ.. ఇరవై నెలల తన పదవీకాలంలో అటు పాత పార్లమెంట్, ఇటు కొత్త పార్లమెంట్ భవనాల్లో కూర్చునే అవకాశం దొరకడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు ఇదే సమయంలో రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి ఎన్నికలు రావడం.. అందులో ఓటు వేసే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నాను. అనేక దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న.. మహిళా రిజర్వేషన్ బిల్లు పై ఇక్కడే ఇదే సభలో మా పార్టీ తరపున మాట్లాడే అవకాశం రావడం చారిత్రక సంఘటనగా భావిస్తున్న. ఆంధ్ర ప్రదేశ్ పునర్విభజన చట్టంలోని.. సమ్మక్క- సారలమ్మ గిరిజన యూనివర్సిటీ నా హయాంలో మంజూరు కావడం మరిచిపోలేని నేపథ్యం..అదే చట్టంలో పేర్కొన్న విధంగా.. అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న తెలంగాణ లోని ఏదైనా ఒక సాగునీటి ప్రాజెక్టు కు జాతీయ హెూదా కల్పించాలని, రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం ఉక్కు కర్మాగారం హామీల అమలుపై దృష్టి సారించాలని.. బీసీ రిజర్వేషన్ బిల్లును అమలు పర్చాలని.. ప్రధాని నరేంద్ర మోడీ ని కోరారు. కేంద్రం నుంచి నిధుల మంజూరులో రాష్ట్రానికి సంపూర్ణ సహకారం అందించాలని విజ్ఞప్తి చేస్తూ.. చివరలో.. అధినేత కేసీఆర్ మళ్లీ తనను ఆశీర్వదిస్తే.. ఇదే సభలో తిరిగి అడుగిడుతానని ఆశాభావం వ్యక్తం చేస్తూ.. వద్దిరాజు రవిచంద్ర తన ఉపన్యాసాన్ని ముగించారు.

# ఆశ్రమ ఉన్నత పాఠశాల తనిఖీ



**ఏన్కూరు సూర్య మేజర్ న్యూస్:** మండల పరిధిలోని మూలపోచారం గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలను గురువారం ఐటీడీఏ నుండి స్పెషలాఫీసర్ ఎస్ విజయ్ తనిఖీ చేశారు. విద్యార్థులకు అందిస్తున్న స్పెషల్ మెను,ను ఐటీడీఏ నుంచి అందించిన మెటీరియల్ ను, ప్రత్యేక టైం టేబుల్ ను, పరిశీలించారు. పరిసరాలను పరిశీలించారు. 10వ తరగతి విద్యార్థులతో మాట్లాడారు. ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. 10 వ తరగతిలో నూరు శాతం ఫలితాలు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పేదల జీవితాలతో ఫారెస్టు ఆటలు

**ఫారెస్టు మొండివైఖరితో సమస్య జటిలం**

**ప్రత్యామ్నాయ పోడు చూపాలి, కేసులు ఎత్తివేయాలి**

**పోడు ప్లాంటేషన్ ను సందర్శించిన వ్యకాస బృందం**



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్ :** సింగరేణి(కారేపల్లి ఫిబ్రవరి 8) మండలంలోని పేదల జీవితాలతో ఫారెస్టు అధికారులు ఆటలడు తున్నారని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు అగ్రహం వ్యక్తం చేశారు. కారేపల్లి రేంజ్ పరిధిలోని ఊట్కూర్ బీట్ మాణిక్యారం%--%ఎర్రబోడు ఊటవాగు సమీపంలోని వివాదస్పదమైన ప్లాంటేషన్ ను వ్యవసాయ కార్మిక సంఘం ఖమ్మం జిల్లా బృందం గురువారం పరిశీలించారు. ప్లాంటేషన్ బాధితులతో నాయకులు మాట్లాడారు. అనంతరం పొన్నం వెంకటేశ్వరరరావు మాట్లాడుతూ పేదలు తినే తిండిని ఫారెస్టు అధికారులు గుంజుకుంటే ఎవరు ఊరుకోరన్నారు. ఫారెస్టు అధికారుల మొండి వైఖరితోనే సమస్య జఠిలం అవుతుందని విమర్శించారు. ప్లాంటేషన్ వేసే సమయంలో అవసరం కోసం ప్రత్యామ్నాయ భూమి హామీ ఇచ్చి దానిని నెరవేర్చకుండా పేదలపై నిర్భంధాలు విధించటం ఏమిటని ప్రశ్నించారు. క్షేత్రస్ధాయి అధికారులు ఫారెస్టు ఉన్నతాధికారులను తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ జోక్యం చేసుకున్న ఫారెస్టు అధికారుల వైఖరిలో మార్పురాలేదని, ఏజన్సీలో శాంతి భద్రతల సమస్య ఉత్పన్నం అయితే ఫారెస్టు అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. పోడుదారులకు ఫారెస్టు అధికారులు ఇచ్చిన ప్రత్యామ్నాయ భూమి తోనే పరిష్కారం లభిస్తుందన్నారు. పోడు సమస్యను జఠిలం కాకుండా జిల్లా మంత్రులు జోక్యం చేసుకోవాలని, ప్రత్యామ్నాయ మార్గాలు అలోచించి పేదలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ప్లాంటేషన్ సమస్యపై జిల్లా వ్యాప్త అందోళనకు సమాయత్తం కానున్నామని తెలిపారు.

**ప్రత్యామ్నాయం చూపుతామని మోసం**

పేదలం సాగు చేస్తున్న 50 హెకార్టర్ల పోడు లో 2020 సంవత్సరంలో ప్రత్యామ్నాయ పోడు చూపుతామని ఫారెస్టు అధికారులు ప్లాంటేషన్ ఏర్పాటు చేసి ఇప్పుడు మోసం చేయాలని చూస్తున్నారని వ్యకాస బృందంతో పోడుదారులు తమ ఆవేదనను వెలిబుచ్చారు. ఫారెస్టు అధికారులు ఇచ్చిన ప్రత్యామ్నాయ భూమిని కోసం మూడేండ్లుగా అనేక విధాలుగా అధికారులను,ప్రజాప్రతినిధులను వేడుకున్నా కనికరం చూపటంలేదన్నారు. ప్రత్యామ్నా పోడు అడిగితే పేదలమైన మాపై 3 సార్లు కేసులు పెట్టి ఇండ్లలో ఉండకుండా భయభ్రంతులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎఫ్ఆర్సీ గ్రామసభలో సైతం ప్లాంటేషన్ పోడు కోల్పోయిన 60 మందిరి హక్కు పత్రాలు ఇవ్వాలని తీర్మానాలు సైతం చేయటం జరిగిందన్నారు. ఫారెస్టు అధికారులు మాట దాటవేత, మొండి వైఖరి తో మా పోడులో వేసిన ప్లాంటేషన్ పై సాగుకు సమాయత్తం అయ్యామన్నారు. ప్లాంటేషన్‌ను సందర్శించిన వారిలో వ్యకాస జిల్లా అధ్యక్షులు మెరుగు సత్యనారాయణ, ఉపాధ్యక్షులు యర్రా శ్రీనివాసరావు, కొండెబోయిన నాగేశ్వరరావు, సీపీఎం మండల కార్యదర్శి కే.నరేంద్ర, మండల కార్యదర్శి యనమగండ్ల రవి, ఎఫ్ఆర్సీ చైర్మన్ వజ్జా రామారావు, గిరిజన సంఘం నాయకులు కరపటి సీతారాములు, రైతు సంఘం నాయకులు పండగ కొండయ్య, సాగుదారులు చల్లా కృష్ణ, కల్తి భద్రయ్య, కరపటి అరుణ, చల్లా మల్లమ్మ, కాంపాటి వెంకమ్మ, అజ్మీర రమేష్, లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కొత్త రేషన్ కార్డులు ఇవ్వండి

**సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్**



**ఖమ్మం సూర్య ప్రతినిధి:** తెలంగాణలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయనున్న ఆరు గ్యారెంటీలతో పాటు ఇతర సంక్షేమ పథకాలకు యువ కుటుంబాలను దూరం చేయవద్దని సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత నూతన రేషన్ కార్డులను ఇవ్వలేదని రేషన్ కార్డుల ఆధారంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తే ఖమ్మంజిల్లాలోనే దాదాపు 80వేల యున కుటుంబాలు సంక్షేమానికి దూరమయ్యే ప్రమాదం ఉందని ఆయన ప్రభుత్వం దృష్టికి తీసుకు వచ్చారు. ఈ మేరకు గురువారం మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. పెళ్లయిన వారి పేర్లను ఉమ్మడి కుటుంబం నుంచి తొలగిస్తేనే అప్పటి ప్రభుత్వం నూతన రేషన్ కార్డులను జారీ చేస్తామని ఉమ్మడి కుటుంబంలో పేర్లు ఉంటే రేషన్ కార్డులు రావని చెప్పడంతో చాలా మంది కొత్తగా పెళ్లయిన వారు పాత కార్డులలో పేర్లను కొలగించుకున్నారని ప్రసాద్ తెలిపారు. ఇప్పుడు కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను అమలు చేసే ముందు అర్హులైన వారికి రేషన్ కార్డులను జారీ చేయాలని సిపిఐ విజ్ఞప్తి చేస్తుందని ప్రసాద్ తెలిపాడు. దశాబ్ద కాలంలో ఖమ్మంజిల్లాలో లక్ష కుటుంబాలు ఏర్పడినట్లుగా ప్రాథమిక సమాచారం ఉందని ప్రసాద్ తెలిపారు. సంక్షేమ పథకాలలో వివక్షకు తావివ్వకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందించాలన్నారు. నాగార్జున సాగర్ ప్రాజెక్టు ద్వారా ఖమ్మంజిల్లాలో రెండున్నర లక్షల ఎకరాలు సాగవుతుందని ఈ ఏడాది యాసంగి సాగు చేయలేదన్నారు. కానీ అక్కడక్కడ సాగు చేసిన పంటలను కాపాడడంతో పాటు వేసవి నీటి కొరతను దృష్టిలో ఉంచుకుని చెరువులు, కుంటలు నింపాలని మిషన్ భోగీరథకు సంబంధించి త్రాగునీటిని అందించే పాలేరు, వైరా, లంకాసాగర్ తదితర మీడియం ప్రాజెక్టులను నింపాలని ప్రసాద్ డిమాండ్ చేశారు.

# ఏన్కూరులో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్

**ఏన్కూర్ సూర్య మేజర్ న్యూస్ :** ఏన్కూరు మండలంలో అధికారులు ప్రత్యేక శానిటేషన్ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈనెల 14 వరకు ఈ కార్యక్రమాలు జరగనున్నాయి. గురువారం ఏన్కూర్ లో పిచ్చి మొక్కలతో పాటు మురికి కాలువల్లో పూడిక తీయించి శుభ్రం చేసి నీరు నిల్వ ఉండకుండా మురికి నీరు సాఫీగా పారేలా చర్యలు తీసుకున్నారు. మిగతా గ్రామాల్లో కూడా ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఆరెంవరలక్ష్మి, ఎం డి ఓ వేణుమాధవ్, ఎం పి ఓ జీవి నారాయణ, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.



# మానవ తప్పిదాలతోనే 91% ప్రమాదాలు

**– రహదారి భద్రత నిబంధనలు పాటించండి**
**– పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కల్పిస్తున్నాం. సీఐ శివ ప్రసాద్**
**– తోగ్గూడెం గ్రామం వద్ద స్టాప్ డ్రమ్ములు అందించిన ఎంపీటీసీ సత్యం**



పినపాక, సూర్య (మేజర్‌న్యూస్) – మానవ తప్పిదాలతో 91 శాతం ప్రమాదాలు జరుగుతున్నాయని రహదారి భద్రత నిబంధనలు పాటించి ప్రమాదాలను నివారించాలని సీఐ శివప్రసాద్ సూచించారు. గురువారం పినపాక మండలం తోగ్గూడెం గ్రామంలో జాతీయ రహదారి భద్రత వారోత్సవాల సందర్భంగా అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీఐ శివ ప్రసాద్ మాట్లాడుతూ రహదారి భద్రత కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని, ప్రజా ప్రతినిధులు ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని కోరారు. అనంతరం డ్రైవర్లకు భద్రత నిబంధనలపై అవగాహన కల్పించారు. డ్రైవర్లు కంటి తనిఖీ చేసుకోవాలన్నారు. డ్రైవింగ్ చేసేటప్పుడు వారికి స్పష్టమైన దృష్టి ఉండాలనే విషయాన్ని గుర్తు చేశారు.ఈ నెల 14 వరకు ఈ రోడ్డు భద్రతా మాసోత్సవాలు నిర్వహిస్తామని తెలిపారు. బైక్ నడుపుతున్న వారు తప్పనిసరిగా హెల్మెట్, కారు డ్రైవర్లు సీట్ బెల్ట్ ధరించాలని, మద్యం తాగి ఎట్టిపరిస్థితుల్లో వాహనాలు నడుపకూడదని తెలిపారు. ట్రిపుల్ డ్రైవింగ్ చేయొద్దని, మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దని కోరారు. అత్యధికంగా రోడ్డు ప్రమాదాలు జరిగిన ప్రదేశాలు గుర్తించి కారణాలు, తక్షణ నివారణ చర్యలు తీసుకుంటున్నామని తెలియజేశారు. ఎక్కువ ప్రమాదాలు జరిగే ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులు, చెట్ల పొదల తొలగింపు, రేడియం బ్లింకర్లను ఏర్పాటు చేస్తున్నామని తెలియజేశారు. ప్రజలకు అవగాహన కల్పించడంతో ప్రమాదాలను నివారించవచ్చన్నారు. చిరు వ్యాపారులు తమ వ్యాపారాలు రోడ్డుకు దూరంగా చేసుకునేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సత్యం, స్థానికులు, వాహన డ్రైవర్లు పాల్గొన్నారు.

**– స్టాప్ డ్రమ్ములు అందించిన ఎంపీటీసీ సత్యం**

రోడ్డు భద్రతా వారోత్సవాల సందర్భంగా మేడారం వెళ్లే భక్తులకు ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా తోగ్గూడెం గ్రాయం మూలమలుపు వద్ద ఏర్పాటు చేయడానికి స్టాప్ డ్రమ్ములను ఎంపీటీసీ సత్యం స్థానిక సీఐ కు అందజేశారు. స్థానిక సీఐ శివప్రసాద్ ఆధ్వర్యంలో మూలమలుపు వద్ద స్టాప్ డ్రమ్ములు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిఐ తమ వంతు బాధ్యతగా స్టాప్ డ్రమ్ములు అందించినందుకు ఎంపీటీసీని అభినందించారు.

# సైబర్ ఆర్థిక మోసాల పై అవగాహనా సదస్సు



**–అప్రమత్తంగా ఉండండి–... సేవ భారతి**

కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్) – కొత్తగూడెం బస్టాండ్ సమీపంలో సేవా భారతి వివేకానంద యువ కేంద్రం లో సైబర్ ఆర్థిక మోసాలు, నివారణ , పరిష్కారం అనే అంశంపై గురువారం సేవాభారతి ఆధ్వర్యం లోఅవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమంలో న్యాయవాది పాతూరి పాండురంగ విఠల్ రిసోర్స్ పర్సన్ గా మాట్లాడుతూ ఆర్థిక లావాదేవీలన్నీ డిజిటలైజేషన్ అవుతున్న తరుణంలో అందరూ సరైన అవగాహనతో ఉండాలని, ఆన్లైన్ లాటరీలో, ఫ్రీ గిఫ్ట్ లు తదితర అంశాలకు ఆశపడి మోసపోకూడదని తెలిపారు. ముఖ్యంగా యు పీ ఐ వాడే క్రమంలో పిన్ నెంబర్ డబ్బులు పంపడానికి మాత్రమేనని డబ్బులు రిసీవ్ చేసుకోడానికి కాదని గుర్తుపెట్టుకోవాలని ఆయన తెలిపారు. ఎవరైనా సైబర్ నేరాల కు గురి అయితే వెంటనే 1930 కి కాల్ చేసి ఫిర్యాదు చేయాలని తెలియజేశారు. అందరూ సైబర్ నేరాలపై అవగాహన పెంచుకుని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నిర్వాహకులు సేవాభారతి వైస్ ప్రెసిడెంట్ నాగేశ్వరావు మాట్లాడుతూ ఈ అవగాహన సదస్సుల పాల్గొన్న సభ్యులు తాము తెలుసుకున్న విషయాలను కుటుంబ సభ్యులకు ఇరుగుపొరుగు వారికి తెలియజేసి అందరిలో అవగాహన పెంచాలని కోరారు. సేవా భారతి వివేకానంద యువ కేంద్రం ద్వారా అనునిత్యం ఇటువంటి అవగాహనా సదస్సులు, సేవా కార్యక్రమాలు చేయడానికి ముందుంటుందని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సేవాభారతి కొత్తగూడెం కార్యవర్గ సభ్యులు, ఇతర సేవా సంస్థల ప్రతినిధులు, విద్యార్థులు, న్యాయవాదులు, ఇతర పురప్రముఖులు పాల్గొన్నారు.

# బిజేపి ప్రభుత్వం ఫెడరల్ విలువలను దెబ్బతీస్తోంది




**–సిపిఎం జిల్లా కార్యదర్శి, అన్నవరపు కనకయ్య**

కొత్తగూడెంటౌన్, సూర్య (మేజర్‌న్యూస్)– కేంద్ర ప్రభుత్వం భారత రాజ్యాంగ విలువలను ఖూనీ చేస్తూ,ఫెడరల్ స్ఫూర్తికి విఘాతం కలిగిస్తూ, బిజెపి యేతర రాష్ట్రాలను నిర్వీర్యం చేసే విధానాలను నిరసిస్తూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక మంచికంటి భవన్ నుండి బస్టాండ్ సెంటర్ వరకు ఢిల్లీలో కేరళ రాష్ట్రం ప్రభుత్వం చేపట్టిన నిరసన కార్యక్రమానికి సంఘీభావంగా ప్రదర్శన నిర్వహించారు. అనంతరం బస్టాండ్ సెంటర్లో ఏర్పాటుచేసిన సభా నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి పార్టీ జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం దేశంలోని బిజెపి యేతర రాష్ట్రాల పట్ల నిరంకుశ వైఖరిని అవలంబిస్తోందని, రాష్ట్రాల హక్కులను లాగేసుకొని స్వయం ప్రతిపత్తిని దెబ్బతీస్తోందని, రాష్ట్రాలను పూర్తిగా నిర్వీర్యం చేస్తుందన్నారు. భారత రాజ్యాంగ విలువలను ఖూనీ చేస్తూ, ఫెడరల్ స్ఫూర్తికి విఘాతం కలిగిస్తూ, రాష్ట్రాలను నిర్వీర్యం చేస్తున్న కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ కేరళ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన నిరసన కార్యక్రమానికి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. రాష్ట్రాలకు రావాల్సిన పన్నుల వాటా ఇవ్వట్లేదని, గవర్నర్ ను ప్రయోగించి రాష్ట్ర పరిపాలన వ్యవస్థను దెబ్బతీస్తున్నారన్నారు. గత కొద్ది సంవత్సరాలుగా, కేంద్ర ప్రభుత్వం అనేక రంగాలలో రాష్ట్రాల అధికారాలు, విధులను అతిక్రమించే చట్టాలను రూపొందిస్తోందనీ, రాష్ట్ర శాంతిభద్రతలపై కూడా చట్టాలు చేస్తున్నారన్నారు. తమని ఎన్నికల్లో స్వాగతించని కేరళ,తమిళనాడు, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాలకు బడ్జెట్ కేటాయింపుల్లో, అనేక అంశాల్లో తీవ్ర పక్షపాతం చూపుతోందని,తీరని అన్యాయం చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర సీనియర్ నాయకులు కాసాని ఐలయ్య, సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి బి.మధు, సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఏజే రమేష్, లిక్కి బాలరాజు, కె. బ్రహ్మచారి, జిల్లా కమిటీ సభ్యులు అన్నవరపు సత్యనారాయణ,రేపాకుల శ్రీనివాస్, భూక్యా రమేష్, పార్టీ కొత్తగూడెం పట్టణ నాయకులు జునుమాల నగేష్ ప్రజాసంఘాల నాయకులు డి.వీరన్న,వీరభద్రం,లక్ష్మీ,గండమళ్ళ భాస్కర్,అభిమన్యు , నాగకృష్ణ,రామ్ చరణ్, తదితరులు పాల్గొన్నారు.



# గర్భిణీ స్త్రీలకు ఆరోగ్య సూత్రాలపై అవగాహన కల్పించాలి.

**– ఎర్రగుంట పిహెచ్సిని ఆకస్మిక తనిఖీ చేసిన**
**– మాత శిశు సంక్షేమ జిల్లా ప్రోగ్రామ్ అధికారి– చైతన్య..**



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) – గర్భిణీ స్త్రీలకు ఆరోగ్య సూత్రాలపై అవగాహన కల్పించి, ప్రతినెల రక్త నమూనాల సేకరించి పరీక్షలు చేయాలని వైద్య సిబ్బందికి మాతా శిశు సంక్షేమ జిల్లా ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ చైతన్య సూచించారు. మండల పరిధిలోని ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం మాత శిశు సంక్షేమ జిల్లా ప్రోగ్రామ్ అధికారి ఆకస్మిక తనిఖీ చేసి పలు రికార్డులను పరిశీలించి, తల్లి బిడ్డలకు అందుతున్న వైద్యంపై ఆరా తీసి, ప్రతి నెల వేసే టీకాలపై రివ్యూ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య సిబ్బందికి ప్రతినెలా ఇచ్చిన లక్ష్యం ప్రకారం గర్భిణీ స్త్రీలను నమోదు చేయాలని, క్యాలెండర్‌లో ఇచ్చిన (ఈడిడి) ప్రకారం డెలివరీలు కావాలని, నెలలు నిండిన గర్భిణీ స్త్రీలకు ఫోన్ చేసి ప్రసవం తేదీని గుర్తుచేయాలని సూచించారు. అనంతరం వైద్యాధికారి ప్రియంకతో కలిసి రక్త పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసి ల్యాబ్ నిపుణునికి పలు సలహాలు సూచనలు ఇచ్చారు. గర్భిణీ స్త్రీలకు ప్రతినెల రక్తపరీక్షలు నిర్వహించి హిమోగ్లోబిన్ శాతాన్ని నమోదు చేయాలని, ప్రతి గర్భిణీకి పౌష్టికాహార ప్రాధాన్యత వివరించాలని, క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు, డాక్టర్ సలహాలతో ఔషధాలు తీసుకునే విధంగా అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పూలమ్మ, కృష్ణయ్య, కళ్యాణ్, ప్రసాద్, హేమ, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# కేరళపై కేంద్రం ఆర్థిక ఆంక్షలు విధిస్తోంది

**– బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించే వరకు పోరాటం కొనసాగిస్తాం.**

**– సిపిఎం మండల కన్వీనర్ నిమ్మల వెంకన్న**

పినపాక, సూర్య (మేజర్‌న్యూస్) – కేరళపై కేంద్రం ఆర్థిక ఆంక్షలు విధిస్తోందని సిపిఎం నాయకులు మండిపడ్డారు. నిరసనగా గురువారం పినపాక మండలం ఈ బయ్యారం క్రాస్ రోడ్‌లో మండల కన్వీనర్ నిమ్మల వెంకన్న ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో బయ్యారం క్రాస్ రోడ్‌లో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కన్వీనర్ నిమ్మల వెంకన్న మాట్లాడుతూ కేరళపై కేంద్ర ప్రభుత్వం ఆర్థిక ఆంక్షలు విధిస్తున్నదని మోదీ సర్కారు తీరును ఎండగట్టేందుకు నిరసనలు చేపట్టనున్నట్టు తెలియజేశారు.కేంద్ర పన్నుల్లో రాష్ట్ర వాటాను తగ్గించడం, అప్పుపై పరిమితులు విధిస్తూ కేంద్రం ఇబ్బంది పెడుతున్నదని మండిపడ్డారు. భక్తి ముసుగులో ప్రజల మధ్య మత చిచ్చు పెట్టి పబ్బం గడుపుకుంటున్న బీజేపీ కుట్రలను నిలదీయాలన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను మూసివేస్తున్న మోదీ ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణంపాఠం చెప్పాలని కోరారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వాన్ని గద్ద దింపే వరకు సిపిఎం పార్టీ పోరాడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు మడివి రమేష్, దుబ్బా గోవర్ధన్,నట్టి శంకరయ్య, తదితరులు పాల్గొన్నారు.



## కార్మిక వాడల్లో పరిశుభ్రమైన మంచినీటిని సరఫరా చేయాలి

**-సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీసి**



కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)- కొత్తగూడెం కార్పొరేట్ లోని ఫిల్టర్ బెడ్‌లో మంచినీటి సరఫరా పరిస్థితులను సివిల్ డిపార్ట్మెంట్ అధికారి డిప్యూటీ సూపరెండెంట్ ఇంజనీర్ రవితో కలిసి ఏఐటీయూసీ నాయకత్వం ఫిల్టర్ ఛాంబర్ లను అదేవిధంగా మంచినీటి చాంబర్ ను, క్లోరినైజేషన్ ప్లాంటును పరిశీలించారు.ఈ క్రమంలో కార్మిక వాడల్లో పరిశుభ్రమైన మంచినీటిని సరఫరా చేయాల్సిందిగా కోరడం జరిగింది. అందుకు స్పందించిన సివిల్ అధికారి చాంబర్ల పర్యవేక్షణ గురించి దానిలో నీటిలో పేరుకుపోతున్న నాచు అదే విధంగా ఆయిల్ పేరుకు పోతుందని దాన్ని ప్రతి రోజు శుభ్రం చేయటానికి మనుషుల్ని కేటా ఇస్తున్నామని తెలిపారు. అదేవిధంగా పరిశుభ్రమైన మంచినీటిని కార్మికుల వాడలకు, కార్పొరేట్ లో ఉన్న అన్ని డిపార్ట్మెంట్లకు సరఫరా చేస్తున్నామని మంచినీటి సరఫరా లో ఎలాంటి అవాంతరాలు జరగకుండా నిత్యము పరిశీలిస్తామని తెలియ చేశారు. ఈ పర్యవేక్షణలో యూనియన్ నాయకులు రా వాటర్ ఛాంబర్ లను మరియు మంచినీటి చాంబర్లను చూసి వాటి మెయింటెనెన్స్ ప్రస్తుతం బాగానే ఉన్నట్టుగా గుర్తించడం జరిగింది. భవిష్యత్తులో కూడా ఇదేవిధంగా మంచినీటి సరఫరాను మెరుగైన రీతిలో సరఫరా చేసి కార్మికులకు వారి కుటుంబాలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నీటిని అందించాలని కోరడం జరిగింది. అదేవిధంగా రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని కార్మికవాడల్లో నీటి కొరతలేకుండ చూడాలని ఆయన్ని కోరారు. ఈ కార్యక్రమం లో వంగా వెంకట్ సెంట్ సెంట్రల్ సెక్రెటరీ, జి వీరాస్వామి సెంట్రల్ ఆర్గనైజర్ సెక్రెటరీ, ఎస్వీ రమణమూర్తి కార్పొరేట్ బ్రాంచ్ సెక్రటరీ, రాములు, గట్టయ్య నితిన్, క్రిస్టఫర్, బడుగు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కూనంనేని కి కృతజ్ఞతలు తెలియజేసిన సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు

కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)- హైదరాబాదులో సింగరేణికి సంబంధించిన కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ల దృష్టికి సింగరేణి అభివృద్ధి గురించి, కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరిన కొత్తగూడెం ఎమ్మెల్యే సాంబశివరావు కి కృతజ్ఞతలు తెలియజేశారు. గురువారం కొత్తగూడెం కార్పొరేట్ లో సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల జనరల్ బాడీ సమావేశాన్ని ఏఐటియుసి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య మాట్లాడుతూ బుధవారం కొత్తగూడెంలో ఎమ్మెల్యేగా గెలుపొందిన దగ్గర నుండి రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడే అవకాశం వచ్చిన ప్రతిసారి సింగరేణి కోసం, కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్న ఎమ్మెల్యే సింగరేణి కాంట్రాక్టు కార్మికులు ఎప్పటికీ గుర్తు పెట్టుకుంటారన్నారు. సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు కోలిండియా మాదిరిగా హైపవర్ కమిటీ వేతనాలను అమలు చేయాలని,దశలవారీగా పర్మినెంట్ చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క దృష్టికి తీసుకుపోయి సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల వేతనాల పెంపదలకు అహర్నిశలు కృషి చేస్తున్న కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కి సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్- ఏఐటియూసి ఆధ్వర్యంలో సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు కే నరసింహ, వినోద, అనసూర్య, పద్మ, విజయలక్ష్మి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## మల్లు రవిని మర్యాద పూర్వకంగా కలిసిన అంతోటి



కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)- సింగరేణి ఎస్సీ ఎస్టీ ఉద్యోగస్తుల అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ అంతోటి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వికే 7 ఓసి, జికే ఓసి ఇల్లందు ఏరియాలో ఉన్న రొంపేడు ఓసి ఫారెస్ట్ క్లియరెన్స్ సమస్యలను పరిష్కరించాలని ఢిల్లీలో ఉన్న అధికార ప్రతినిధి మల్లు రవిని మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ క్రమంలో మల్లు రవిని పూలబొకే అందజేసి, శాలువతో ఘనంగా సన్మానం చేయడం జరిగింది. అలాగే పర్యావరణ అనుమతుల కొరకు వినతి పత్రం అందజేయడం జరిగింది. అనంతరం అంతోటి మాట్లాడుతూ ఓసీలకు ఫారెస్ట్ క్లియరెన్స్ రాకపోవడం వల్ల చాలామంది కార్మికులు వివిధ ఏరియాలకు బదిలీలు చేయడం జరిగిందని తెలిపారు. దీనివలన కార్మికుల దూర ప్రయాణం చేయడం వలన అనారోగ్యానికి గురవుతున్నారని, డ్యూటీలు సక్రమంగా చేసుకో పోవడం వల్ల ఆర్థికంగా చాలా నష్టపోతున్నారన్నారు. కావున ఈ సమస్యలను ఆలోచించి వికే7 ఓసి, జికే ఓసి ఎక్స్టెన్షన్, ఇల్లందు రొంపేడు ఓ.సి కూడా తక్షణమే త్వరితగతిన అనుమతులు ఇప్పించవలసిందిగా వినతిపత్రంలో కోరటం జరిగినదని తెలిపారు. సమస్యలపై ఢిల్లీ అధికార ప్రతినిధి మల్లు రవి స్పందిస్తూ ఢిల్లీలో ఉన్న ఫారెస్ట్ సంబంధించిన మినిస్టర్, అధికారితో మీటింగ్ ఏర్పాటు చేసి మీకు అనుమతులు మంజూరు అయ్యేటట్టు చేస్తానని హామీ ఇవ్వడం జరిగినదని తెలిపారు. అసోసియేషన్ తరఫున రవి,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క లకు సింగరేణి ఎస్సీ ఎస్టీ ఉద్యోగస్తుల వెల్ఫేర్ అసోసియేషన్ రిగ్.140/2018 తరపు నుండి ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ ఎం .వి రావు, ట్రెజరర్ జిమ్మిడి మల్లేష్, కేంద్ర కమిటీ ఆర్గనైజ్ సెక్రెటరీ కాజీపేట కృష్ణ, శ్రీరాంపూర్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ దేగల ప్రవీణ్ కుమార్ మణుగూరు ఏరియా వైస్ ప్రెసిడెంట్ శనిగరపు కుమారస్వామి, ఇల్లందు ఏరియా వైస్ ప్రెసిడెంట్ బూర్గుల రామారావు,శ్రీరాంపూర్ బ్రాంచ్ సెక్రెటరీ నక్క సుమన్, జాయింట్ సెక్రెటరీ దేవి శ్రీనాథ్, కొత్తగూడెం ఏరియా బ్రాంచ్ కమిటీ సభ్యులు మొగులు పాక రవి, గజ్జి శ్రీనివాసు, బి.సి నాయకుడు వంగపండ్ల సుమన్, తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య పరిరక్షణకు క్రీడా సంబరాలు ఎంతగానో ఉపయోగపడతాయి

**-జిల్లా ఎస్పి రోహిత్ రాజ్**



కొత్తగూడెం క్రైమ్ ,సూర్య (మేజర్ న్యూస్)- మానసిక ఒత్తిడి, ఆరోగ్య పరిరక్షణకు క్రీడా సంబరాలు ఎంతగానో ఉపయోగపడతాయని జిల్లా ఎస్పి రోహిత్ రాజ్ తెలిపారు. గురువారం ఎస్పీ కార్యాలయంలో భద్రాద్రి సంబరాల పోస్టర్ ను ఆయన విడుదల చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 15, 16, 17 తేదీల్లో కొత్తగూడెం పట్టణంలోని ప్రకాశం స్టేడియంలో నాన్ గెజిటెడ్, గెజిటెడ్ ఉద్యోగులు ఈ క్రీడా సంబురాలలో పాల్గొని విజయవంతం చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో టీఎన్ జీవోజిల్లా అధ్యక్షులు అమరనేని రామారావు, కార్యదర్శి సాయి భార్గవ్ చైతన్య, జి వీరబాబు, జే సోమయ్య, సిహెచ్ రాంనర్సయ్య, జి ఉష, యన్ శివ, నందిని, యం విజయ లక్ష్మి , నరసింహ రావు, కిషోర్, యం రితీష్ కే సందీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పంథా జాతీయ మహాసభలను జయప్రదం చేయండి

**-జిల్లా కార్యదర్శి అమర్లపూడి రాము**



దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) - మార్చి 3,4,5, తేదీలలో ఖమ్మం లో జరిగే ప్రజా బంధ మాస్ లైన్ ప్రదర్శన, బహిరంగ సభను జయప్రదం చేయాలని జిల్లా కార్యదర్శి, కార్యవర్గ సభ్యులు అమర్లపూడి రాము గురువారం పిలుపునిచ్చారు. ఈ సందర్బంగా మండలపరిధిలోని లింగాలపల్లి గ్రామంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో బహిరంగ సభ గోడపత్రికను ఆవిష్కరణ నిర్వహించారు. మార్చి నెలలో వేలాది మంది ప్రజలతో జరిగే కార్యక్రమన్ని విజయవంతం చేయాలని కోరారు.

## ఫిబ్రవరి 16న బొగ్గు ఉత్పత్తి స్తంభించాలి

**- వర్కర్స్ యూనియన్ నేత శేషయ్య**



కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)- కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 16న జరిగే సమ్మె, బందులో సింగరేణి పర్మనెంట్ కార్మికులు, కాంట్రాక్టు కార్మికులు స్వచ్ఛందంగా పాల్గొని బొగ్గు ఉత్పత్తిని, సంస్థ కార్యకలాపాలను స్తంభింపచేయాలని గుర్తింపు సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) సలహాదారు, స్ట్రక్చరల్ కమిటీ సభ్యులు దమ్మాలపాటి శేషయ్య కార్మికవర్గానికి పిలుపునిచ్చారు. గురువారం స్థానికి ఏఐటీయూసీ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్లో జరిగిన యూనియన్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో అయన పాల్గొని మాట్లాడారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మికుల కష్టార్జితాన్ని పరిశ్రమల యాజమాన్యాలు, కార్పొరేట్ సంస్థలకు తాకట్టు పెడుతోందని, పోరాడి సాధించుకున్న చట్టాలని కార్మికులకు నష్టం చేసేవిధంగా మార్చివేస్తున్నారని విమర్శించారు.లాభాల్లో నడుస్తున్న ప్రభుత్వ రంగ సంస్థలను పెట్టుబడిదారులకు అప్పనంగా కట్టబెడుతూ కార్మికులను, ఉద్యోగులను నిరుద్యోగులుగా మారుస్తున్నారన్నారు. బొగ్గు పరిశ్రమలను ప్రైవేటు వ్యక్తులకు దారాదత్తం చేస్తూ ప్రేవేటీకరణను ప్రోత్సహిస్తుందని, అదానీ, అంబానీ జపం తప్ప మోడీ ప్రభుత్వంతో కార్మికులకు, ప్రజలకు ఎలాంటి ప్రయోజనం లేదని పేర్కొన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకునే భాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని, ఈ పరిస్థితిలో ఈ నెల 16న జరుగుతున్న సమ్మెలో సింగరేణి కార్మికులు, కాంట్రాక్టు కార్మికులు, ఉద్యోగులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో యూనియన్ కేంద్రకమిటీ నాయకులూ వంగ వెంకట్, రమణమూర్తి, వి.మల్లికార్జున్ రావు, కత్తెర రాములు, ఎస్ నాగేశ్వర్ రావు, కిష్టాఫర్, అశోక్, చందర్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా తుది ఓటరు జాబితాను ప్రకటించిన జిల్లా కలెక్టర్



కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్ న్యూస్ )- జిల్లా తుది ఓటరు జాబితాను జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల గురువారం ప్రకటించారు. జిల్లాలో మొత్తం 9,84,906 మంది ఓటర్లు ఉన్నట్లు జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. వీరిలో పురుషులు 4,78,685 మంది, మహిళలు 506165 మంది, థర్డ్ జెండర్స్ 56 మంది, ఎన్నారైల 53 మంది, సర్వీస్ ఓటర్స్ 728 మంది ఉన్నట్లు ఆమె పేర్కొన్నారు.